neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త

NEELAGIRI VARTHA TELUGU DAILY

03 గురువారం 09 - ఏప్రిల్ - 2026

## రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం...**

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని నేలకొండపల్లి తహశీల్దార్ జీ.రాంప్రసాద్ సూచించారు. మండలం లోని మోటాపురం మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ను బుధవారం సందర్శించారు. కొనుగోలు గురించి నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాదారు... రైతులకు కనీస సౌకర్యాలు కల్పించాలని ఆదేశించాయి /కొనుగోలు కేంద్రం గురించి విస్తుతంగా ప్రకాశం ఛేయాజని సూచించారు. వైడులు దళారులను ఆశ్రయించకుండా కేంద్రం ను వినియోగించుకోవాలని సూచించారు. ఎండ త్రీవత వలన రైతులకు నీడ సౌకర్యం కల్పించాలని ఆదేశించారు. రైతులు నాణ్యత ప్రమాణాలు పాటించేలా వారికి అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఏలూరి రామారావు, మండల రెవిన్యూ ఇన్సెపెక్టర్ అల్లం రవికుమార్. మోటాపురం ప్రాధమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం సీఈవో వాసంశెట్టి రంగారావు తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరంపై విచారణ..

## జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌పై తీర్పును వాయిదా వేసిన హైకోర్టు..

**తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 08నీలగిరి వార్త**




కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై విచారణ జరుపుతున్న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ భవితవ్యంపై ఉత్కంఠ కొనసాగుతోంది. ఈ కమిషన్ ఏర్పాటును సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై తెలంగాణ హైకోర్టు బుధవారం కీలక నిర్ణయం తీసుకుంది. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణం, నిర్వహణలో జరిగిన అవకతవకలపై విచారణకు తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ చెల్లుబాటుపై హైకోర్టులో వాదనలు ముగిశాయి. అయితే ఈ వ్యవహారంపై తీర్పును ధర్మాసనం ఈ నెల 22వ తేదీకి వాయిదా వేసింది.

## వేమూరు నియోజకవర్గంలో
# ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన

### 'మీ భూమి-మీ హక్కు'లో భాగంగా రైతులకు పట్టాదారు పుస్తకాలు అందించనున్న సీఎం

**ఇప్పటి వరకూ 22.79 లక్షల పట్టాదారు పుస్తకాలు రైతులకు అందజేత**

**అమరావతి, ఏప్రిల్ 8 నీలగిరి వార్త**



ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గురువారం బాపట్ల జిల్లా, వేమూరు నియోజకవర్గంలో పర్యటించనున్నారు. 'మీ భూమి-మీ హక్కు' కార్యక్రమంలో పాల్గొని రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలను అందిస్తారు. గత ప్రభుత్వం నిర్వహించిన రీ సర్వే తప్పుల తడకగా ఉండటంతో కూటమి ప్రభుత్వం ఆ తప్పులను సరి చేస్తోంది. గత ముఖ్యమంత్రి పొలం హద్దుల కోసం పాతే రాళ్లపైనా, రైతులకు ఇచ్చే పట్టాదారుపుస్తకాలపై తన ఫోటోలను ముద్రించుకున్నారు. వీటన్నింటినీ కూటమి ప్రభుత్వం ప్రక్షాళన చేస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 16,816 గ్రామాల్లో ర్లో 18.77 లక్షల పాస్ పుస్తకాలు, ఫిబ్రవరిలో 279 గ్రామాల్లో 1,16,129 పాస్ పుస్తకాలు, మార్చిలో 299 గ్రామాల్లో 1,29,298 పట్టాదారు పాస్ పుస్తకాలను ప్రభుత్వం అందించింది. జనవరి నుంచి 538 నాన్ సిగ్నల్ గ్రామాల్లోని 15,02,000 పాస్ పుస్తకాలు పంపిణీ చేసేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. మొత్తంగా 9,956 గ్రామాల్లో 62,04,000 పాస్‌బుక్స్ కొత్తవి ఇవ్వాల్సి ఉంది. బాపట్ల జిల్లాలోని 8 మండలాల్లో 3,658 పాస్ పుస్తకాలు, అలాగే వేమూరు అసెంబ్లీ నియోజకవర్గంలోని 1,795 పాస్ పుస్తకాలను గురువారం పంపిణీ చేయనున్నారు. అంతేకాదు... రైతులకు తెలియకుండా భూ రికార్డులు మార్పిడి చేయలేని విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. బ్లాక్ చైన్ టెక్నాలజీనీ అమల్లోకి తెస్తోంది. ఈ విధానం ద్వారా రికార్డులు ట్యాంపర్ చేయాలన్నా, తారుమారు చేయాలన్నా అసాధ్యం. ముఖ్యమంత్రి పర్యటన వివరాలుముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వేమూరు నియోజకవర్గంలో పర్యటనలో భాగంగా... ఉదయం 10.50 గంటలకు భట్టిప్రోలు మండలం, సూరేపల్లికి చేరుకుంటారు. 11.00 గంటలకు సూరేపల్లిలో నిర్వహించే ప్రజావేదిక సభలో పాల్గొని ప్రసంగిస్తారు. మధ్యాహ్నం 01.35 గంటలకు వ్యవసాయ క్షేత్రాన్ని పరిశీలించి రైతులతో మాట్లాడతారు. 02.10 గంటలకు టీడీపీ శ్రేణులతో సమీక్షా సమావేశం నిర్వహిస్తారు. అనంతరం సాయంత్రం 04.05 గంటలకు అమరావతి చేరుకుంటారు.

## ముఖ్యమంత్రి పర్యటన నిమిత్తం పోలీస్ అధికారులకు,
# సిబ్బందికి సూచనలు .





**బి.ఉమామహేశ్వర్ ఐపీఎస్**

### సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని డ్రోన్లు, సీసీ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేశాం

### సమయపాలన పాటిస్తూ నిర్దేశించిన ప్రదేశాల్లో సమర్థవంతంగా విధులు నిర్వహించాలి

### విధులు పట్ల అలసత్వం వహిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటాం

**జిల్లా ఎస్పీ**

**బాపట్ల ఏప్రిల్ 8 నీలగిరి వార్త**

బందోబస్తు విధులు నిర్వహించడానికి విచ్చేసిన పోలీస్ అధికారులు, సిబ్బంది సమయపాలన పాటిస్తూ నిర్దేశించిన ప్రదేశాల్లో సమర్థవంతంగా విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పీ శ్రీ బి.ఉమామహేశ్వర్ ఐపీఎస్ తెలిపారు. ఏప్రిల్ 9, గురువారం పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమానికి బాపట్ల జిల్లా వేమూరు నియోజకవర్గంలోని భట్టిప్రోలు మండలం సురేపల్లి గ్రామానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రానున్నారు.ఈ నేపథ్యంలో బందోబస్తు విధులు నిర్వహించనున్న పోలీస్ అధికారులు, సిబ్బందికి బుధవారం భట్టిప్రోలు మార్కెట్ యార్డ్‌లో జిల్లా ఎస్పీ బ్రీఫింగ్ నిర్వహించారు. మ్యాప్‌ను చూపిస్తూ సెక్టార్‌ల వారీగా వారు నిర్వహించవలసిన విధుల గురించి వివరించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ హెలిప్యాడ్, ప్రజా వేదిక, ఫీల్డ్ విజిట్, క్యాడర్ మీటింగ్ ప్రదేశాలు, కాన్వాయ్ ప్రయాణించే మార్గం, రూఫ్‌టాప్‌లు, పార్కింగ్ ప్రాంతాలు, ట్రాఫిక్ డైవర్షన్ పాయింట్లలో విధులు నిర్వహించే వారు అప్రమత్తంగా తమ విధులను నిర్వహించాలన్నారు. బీడీ టీమ్‌లు ప్రతి ఒక్కరినీ క్షుణ్ణంగా తనిఖీ చేసి అనుమతించాలన్నారు.ట్రాఫిక్, పార్కింగ్ విషయంలో ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని డ్రోన్లు, సీసీ కెమెరాల ద్వారా ప్రజా వేదిక, హెలిప్యాడ్, కాన్వాయ్ ప్రయాణించే మార్గం మరియు ఇతర కీలక ప్రదేశాల్లో నిఘా ఏర్పాటు చేశామన్నారు. వాటి ద్వారా కమాండ్ కంట్రోల్ రూమ్ నుండి ఎప్పటికప్పుడు పరిస్థితులను గమనిస్తూ తగిన సూచనలు ఇవ్వడం జరుగుతుందన్నారు.అందరూ సమయపాలన పాటిస్తూ, డ్యూటీ పాస్పోర్ట్ లో ఎవరికి నిర్ణయించిన ప్రదేశాల్లో వారు పూర్తి సామర్థ్యంతో విధులు నిర్వహించాలని సూచించారు. విధుల విషయంలో పూర్తి స్పష్టతతో బందోబస్తు నిర్వహించాలన్నారు. ఏదైనా సమస్య తలెత్తిన వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేయాలని తెలిపారు. విధి నిర్వహణలో ఎవరైనా అలసత్వం ప్రదర్శించినా, గైర్హాజరు అయినా శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ సత్య బాబు, రేపల్లె, బాపట్ల, చీరాల డిఎస్పీలు ఏ.శ్రీనివాసరావు, పి.జగదీష్ నాయక్, ఎండి.మోయిన్, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

# కష్టపడిన వారిని గుర్తించాలనేది తెలుగుదేశం పార్టీ సిద్ధాంతం

### మీ పనితీరే ఇక్కడి వరకు రావడానికి కారణం

### పార్టీ పిలుపునిచ్చిన కార్యక్రమాలను సక్రమంగా నిర్వహిస్తే పార్టీ వందేళ్లు ఉంటుంది


### 'మై టీడీపీ యాప్' టాప్ 10 ఫెర్ఫార్మర్స్ తో మంత్రి లోకేష్ ఆత్మీయ భేటీ

### పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని దిశానిర్దేశం

### యాప్ సమర్థ వినియోగం పట్ల ఉత్తమ కార్యకర్తలకు ఘనంగా సత్కారం

**మంగళగిరి ఏప్రిల్ 8 నీలగిరి వార్త**

కష్టపడిన వారిని గుర్తించాలనేది పార్టీ సిద్ధాంతం అని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 'మై టీడీపీ యాప్' సమర్థ వినియోగం, పార్టీ పిలుపునిచ్చిన కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొంటున్న టాప్ 10 ఫెర్ఫార్మర్స్ తో మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంత్రి నారా లోకేష్ ఆత్మీయ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ప్రతిఒక్కరినీ ఆప్యాయంగా పలకరించి వారి కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ అనేది ఒక వ్యవస్థ. మనం అందరం ఆ వ్యవస్థలో భాగం. మీ పనితీరు వల్లే ఇక్కడ వరకు రాగలిగారు. రేపు పార్టీ అధినేత చంద్రబాబునాయుడు గారి పక్కన కూర్చొంటారు. పార్టీ పిలుపునిచ్చిన కార్యక్రమాలను సక్రమంగా నిర్వహిస్తే పార్టీ వందేళ్లు ఉంటుంది. వ్యక్తుల కంటే పార్టీ ముఖ్యమని గుర్తించాలి. పార్టీలో సంస్కరణల కోసం నేను పోరాడుతున్నా. కార్యకర్తే అధినేత. గ్రామ పార్టీ అధ్యక్షుడు, క్లస్టర్ ఇంఛార్జ్ పొలిట్ బ్యూరో వరకు రాగలగాలి.ఎన్నికల్లో విజయం సాధించాలంటే పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలిఎన్నికల్లో విజయం సాధించాలంటే పార్టీ సిద్ధాంతాలను బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఈ సందర్భంగా మంత్రి లోకేష్ దిశానిర్దేశం చేశారు. మనం కోరుకున్న మార్పు సాధ్యం కావాలంటే అందరం కలిసికట్టుగా పనిచేయాలి. పార్టీ భవిష్యత్ దృష్ట్యా కడప మహానాడులో తీర్మానించిన 6 శాసనాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి. పార్టీ సిద్ధాంతాలను వివరించేందుకు 365 రోజులూ శిక్షణ తరగతులు నిర్వహిస్తాం. 2019-24 మధ్య జగన్ రెడ్డి ఎమ్మెల్యేలనే కలవలేదు. మనం కార్యకర్తలను కలుస్తున్నాం. నియోజకవర్గ పర్యటనల్లో ముందుగా కార్యకర్తలతో సమావేశం అవుతున్నాం. వారానికోరోజు పార్టీ కార్యాలయానికి వచ్చి సమస్యలు తెలుసుకుంటున్నాం. పార్టీ కోసం ప్రాణాలర్పించిన తోట చంద్రయ్య కుమారుడికి ప్రభుత్వ ఉద్యోగం కోసం చట్ట సవరణ చేశాం. మీరందరూ క్షేత్రస్థాయిలో ఉండి పార్టీ పిలుపునిచ్చిన కార్యక్రమాలను, సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని మంత్రి పిలుపునిచ్చారు. అనంతరం అందరినీ మంత్రి నారా లోకేష్ ఘనంగా సత్కరించి ఎన్టీఆర్ జ్ఞాపికను బహూకరించారు. పార్టీ కార్యాలయంలో మంత్రి లోకేష్ తో ఆత్మీయ భేటీ పట్ల 'మై టీడీపీ యాప్' ఉత్తమ కార్యకర్తలు ధన్యవాదాలు తెలిపారు. తాము జీవితాంతం మర్చిపోలేమని ఆనందం వ్యక్తం చేశారు.



# వడదెబ్బపై అప్రమత్తత అవసరం

### రానున్న 5 రోజుల్లో అధిక ఉష్ణోగ్రతల హెచ్చరిక దృష్ట్యా ప్రజలు జాగ్రత్తలు పాటించాలి

### వడదెబ్బ తగలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి..

### జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా

**నర్సాపేట ఏప్రిల్ 8 నీలగిరి వార్త**

ప్రజలందరూ వడదెబ్బకు గురికాకుండా ముందస్తు జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా సూచించారు. జిల్లాలోని రానున్న 5 రోజుల పాటు అధిక ఉష్ణోగ్రతలు నెలకొంటాయని వాతావరణ శాఖ హెచ్చరిక జారీ చేసిన నేపధ్యంలో ప్రజలు వేసవి ఎండలు, వడగాడ్పుల నుండి రక్షణకు అవసమైన జాగ్రత్తలు పాటించాలని జిల్లా కలెక్టర్ జిల్లా ప్రజలను కోరారు. మంగళవారం స్థానిక క్యాంపు కార్యాలయం నుండి వడదెబ్బ నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై జిల్లా అధికారులు ,మండల స్థాయి అధికారులతో జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు .వడదెబ్బ నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజల్లో విస్తృతంగా అవగాహన పరచాలన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలందరూ వడదెబ్బకు గురికాకుండా ఉండాలంటే తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వేసవి ఉష్ణోగ్రతలు పెరగడం వల్ల వేడి గాలుల ప్రభావం అధికంగా ఉండే అవకాశం ఉందని తెలిపారు. వడదెబ్బ నుండి రక్షణ పొందేందుకు ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వడగాడ్పుల వల్ల డిహైడ్రేషన్ కు గురికాకుండా నీరు, పండ్ల రసాలు, కొబ్బరి నీరు, మజ్జిగ, ఓఆర్ఎస్ వంటి ద్రవ పదార్థాలను ఎక్కువగా తీసుకోవాలని తెలిపారు. రోజూ తగినన్ని నీళ్లు తాగడం, నేరుగా ఎండ వేడిమి తాకకుండా జాగ్రత్తలు పాటించడం ముఖ్యమని చెప్పారు. ముఖ్యమైన పనుల మినహా మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు బయటకు వెళ్లకూడదని, ఈ సమయంలో శారీరక శ్రమ అవసరమైన పనులను నిర్వహించకూడదని సూచించారు. పిల్లలు, గర్భిణీలు మరియు వృద్ధులు ఎండాకాలం మరింత శ్రద్ధ తీసుకోవాలన్నారు. ప్రజలు,అధికారులు, సిబ్బంది బయటకు వెళ్లే సమయంలో తల కప్పుకునే విధంగా టోపీలు, గుడ్డ మఫ్లర్లు వాడాలని సూచించారు. లేత రంగుల నూలు దుస్తులు ధరించాలన్నారు. ఆరోగ్యన్నీ దృష్టిలో ఉంచుకుని ఆల్కహాల్, మత్తు పదార్థాలు తీసుకోవడం మానుకోవడం అవసరమని పేర్కొన్నారు. అధిక మసాలా ఉన్న ఆహారం తినకుండా, పోషకతత్వంతో కూడిన తేలికపాటి ఆహారం తీసుకోవాలన్నారు. శుభ్రమైన తాగునీటినే ఉపయోగించాలని, కూల్‌డ్రింక్స్, అధిక చక్కెర ఉన్న పానియాలు, కాఫీ, టీ వంటి పానీయాలను తగ్గించాలని సూచించారు. వడదెబ్బతగిలి అపస్మారక పరిస్థితిలో ఉన్న రోగికి నీరు తాగించకూడదని, వీలయినంత త్వరగా దగ్గరలోని ఆసుపత్రికి తరలించాలన్నారు. చెమట పట్టక పోవడం, వణుకు పుట్టడం మగత నిద్ర లేదా కలవరింతలు, శరీర ఉష్ణోగ్రత పెరగడం, ఫిట్స్ లేదా పాక్షికంగా అపస్మారక స్థితిలోకి వెళ్లడం వడదెబ్బ లక్షణాలని పేర్కొన్నారు. ఆసుపత్రుల్లో, గ్రామాల్లో ఆశా వర్కర్ల వద్ద ఓఆర్ఎస్ అందుబాటులో ఉన్నందున, అవసరమైన వారు దీన్ని ఉపయోగించుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. తీవ్రమైన వడదెబ్బ లక్షణాలు కనిపిస్తే, సంబంధిత వ్యక్తిని వెంటనే 108 అంబులెన్స్ సహాయంతో దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలని తెలిపారు.

# ఈవీఎం గోదామును తనిఖీ చేసిన కలెక్టర్

**భద్రత ఏర్పాట్లు, సిసి కెమెరాల పనితీరులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్..**

జగిత్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 08,నీలగిరి వార్త






రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు బుధవారం రోజున జగిత్యాల జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ దరూర్ క్యాంప్ లో గల ఈవీఎంలను భద్రపరిచిన గోదామును తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ మాట్లాడుతూ ప్రతినెల ఈవీఎంలను తనిఖీ చేయడం జరుగుతుందని, గోడౌన్ లోని యంత్రాల భద్రత, సిసి కెమెరాల పనితీరు, సాంకేతికపరమైన అంశాలను సమగ్రంగా పరిశీలించడం జరిగిందని తెలిపారు. గోదాము వద్ద ఎలాంటి లోపాలు లేకుండా పటిష్టమైన భద్రత ఉండాలని, నిత్యం అప్రమత్తతతో పర్యవేక్షించాలని సిబ్బందికి సూచించారు. ఈ పర్యవేక్షణలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్. లత, జగిత్యాల ఆర్డీఓ మధుసూదన్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు, కలెక్టరేట్ ఏఓ హకీమ్, జగిత్యాల అర్బన్ ఎమ్మార్వో రామ్మోహన్

# కొండగట్టు అంజన్నను దర్శించుకున్నా మధుసూదనాచారి





ఉమ్మడి కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 08, నీలగిరి వార్త :

జగిత్యాల జిల్లా కొండగట్టులోని ప్రముఖ త్రం పుణ్యక్షేత్రం శ్రీ ఆంజనేయస్వామిని బుధవారం శాసనమండలి ప్రతిపక్ష నేత మధుసూదనాచారి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఆయనకు అర్చకులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికి, స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేదోక్త మంత్రాలతో ఆశీర్వచనం అందించారు. అనంతరం దేవస్థాన ఈఓ ఎస్. అంజనారెడ్డి శాలువా కప్పి సత్కరించి, లడ్డూ ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజాపాలనలో గర్భిణీ స్త్రీలకు వైద్య సూచనలు





**గర్భిణీ మహిళలు వైద్యుల సలహాలు పాటించాలి..**

**ప్రభుత్వ వైద్య సేవలను పూర్తిగా వినియోగించుకోవాలి..**

**సాధారణ ప్రసవలకు ప్రాధాన్యం ఇవ్వాలని వైద్యులకు కలెక్టర్ సూచన..**

**-జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్..**

జగిత్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 08,నీలగిరి వార్త

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో గర్భిణీ మహిళలకు అనుసరించాల్సిన ఆరోగ్య జాగ్రత్తలు, పోషకాహారం, నియమిత పరీక్షలు, ప్రసవానికి ముందస్తు ఏర్పాట్లపై వైద్యులు సలహాలు సూచనలు చేశారు. గర్భధారణ సమయంలో తల్లి, శిశువు ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులో ఉన్న సేవలను వినియోగించుకోవాలని సూచించారు. సాధ్యమైనంతవరకు సాధారణ ప్రసవానికి (నార్మల్ డెలివరీ) ప్రాధాన్యత ఇవ్వాలని, వైద్యుల సూచనలు పాటించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ గర్భిణీ మహిళలు సమయానికి వైద్య పరీక్షలు చేయించుకోవడం, ఐరన్, ఫోలిక్ యాసిడ్ మాత్రలు తీసుకోవడం, పోషకాహారం తీసుకోవడం వంటి అంశాలను పాటించాలని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న వైద్య సేవలను పూర్తిగా వినియోగించుకోవాలని ఆయన సూచించారు. అలాగే సాధారణ ప్రసవాలకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా తల్లి, శిశువు ఆరోగ్యం మెరుగ్గా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ జి. సుజాత, ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ ఎం.జి. కృష్ణమూర్తి, గైనకాలజిస్ట్ హెడ్ ఆఫ్ ద డిపార్ట్మెంట్ డాక్టర్ మాధవి లత, ఆర్ఎంఓ డాక్టర్ నరేష్ వైద్యాధికారులు, గైనకాలజిస్టులు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి





**మధ్యవర్తుల జోక్యం లేకుండా నేరుగా ధాన్యం కొనుగోలు..**

**రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయం..**

**-రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి వెంకట్ రెడ్డి**

ఉమ్మడి నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 08, నీలగిరి వార్త :

నల్లగొండ నియోజకవర్గం కనగల్ మండలంలో బుధవారం రైతులకు మద్దతుగా ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యానికి సరైన ధర అందేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని, మధ్యవర్తుల జోక్యం లేకుండా నేరుగా రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసి, వారికి న్యాయం చేయడం లక్ష్యంగా ఈ కేంద్రాలు ఏర్పాటు చేయబడ్డాయని తెలిపారు. రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని, వారి శ్రమకు తగిన ప్రతిఫలం అందేలా అన్ని చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# గణితశాస్త్రంలో పప్పుల అశోక్ కు పీహెచ్.డీ.

పటాన్చెరు, ఏప్రిల్ 08, నీలగిరి వార్త :



హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, గణిత, గణాంక శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి పప్పుల అశోక్ డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'హైబ్రిడ్ డీప్ లెర్నింగ్ నమూనాలను ఉపయోగించి క్రిప్టోకరెన్సీ ధర అంచనా: ఒక సమగ్ర తులనాత్మక కాల శ్రేణి విశ్లేషణ' చేసి, ఆయన సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ గణాంక శాస్త్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ డి. మల్లికార్జునరెడ్డి బుధవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ డాక్టరల్ పరిశోధన, బిట్ కాయిన్ (బీటీసీ), ఎథేరియం (ఈటీహెచ్), బైనాన్స్ కాయిన్ (బీఎన్ బీ) వంటి అత్యంత అస్థిరమైన డిజిటల్ ఆస్తులను అంచనా వేయడానికి అధునాతన పద్ధతులను అన్వేషించినట్టు తెలియజేశారు. ఈ అధ్యయనం సాంప్రదాయ గణాంక నమూనాలు, మెషిన్ లెర్నింగ్ టెక్నిక్ లు, డీప్ లెర్నింగ్ ఆర్కిటెక్చర్లను మూల్యాంకనం చేస్తుందని, అంచనా ఖచ్చితత్వాన్ని మెరుగుపరచడానికి హైబ్రిడ్ మోటల్స్ ను పరిచయం చేస్తుందని వెల్లడించారు. ఈ పరిశోధన ఫలితాల ప్రకారం, హైబ్రిడ్ డీప్ లెర్నింగ్ మోడల్స్-ముఖ్యంగా దీఊూాువీ-+=ఖ ఫ్రేమ్ వర్క్-ప్రధాన పనితీరు కొలమానాలన్నింటిలో సాంప్రదాయ, స్టాండ్ అలోన్ మోడల్స్ ను గణనీయంగా అధిగమించి, క్రిప్టోకరెన్సీ ధర అంచనాలో మెరుగైన ఖచ్చితత్వం, పటిష్టతను అందిస్తున్నాయని స్పష్టమవుతోందన్నారు. ఈ పరిశోధన, ఆర్థిక అంచనాలలో హైబ్రిడ్ ఏఐ నమూనాల పెరుగుతున్న సామర్థ్యాన్ని ప్రముఖంగా ప్రస్తావిస్తూ, పెట్టుబడిదారులకు, విశ్లేషకులకు, విస్తృత ఫిన్ టెక్ పర్యావరణ వ్యవస్థకు విలువైన అంతర్దృష్టులను అందిస్తుందని తెలిపారు. డాక్టర్ అశోక్ సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, గణిత, గణాంక శాస్త్ర విభాగాధిపతి డాక్టర జాదవ్ గణేష్, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# పేదవారి సొంతింటి కల కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం

**సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆంక్షరెడ్డి**

గజ్వేల్ రూరల్, ఏప్రిల్ 08, నీలగిరి వార్త

సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం బెజుగామ గ్రామంలో బుధవారం నిర్వహించిన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఆంక్షరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల ఇంట జరిగిన పూజా కార్యక్రమాల్లో పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆంక్షరెడ్డి మాట్లాడుతూ ప్రతి పేదవాడికి సొంత ఇల్లు ఉండాలన్నదే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని, అది కేవలం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని, అర్హులైన ప్రతి పేద కుటుంబానికి గూడు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రజా పాలనలో సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరుతాయన్నారు. ఈ కార్యక్రమంలో నక్కీర్త గోపాల్ బెజుగామ గ్రామ సర్పంచ్, నాయిని యాదగిరి రాష్ట్ర పీసీసీ కార్యదర్శి, వంటేరు నరేందర్ రెడ్డి గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్, విరుపాక శ్రీనివాస్ రెడ్డి కొండపాక మార్కెట్ కమిటీ చైర్మన్, సర్దార్ ఖాన్ గజ్వేల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శివారెడ్డి, శ్రీనివాస్, నక్క రాములు, సర్పంచ్లు అశోక్ రెడ్డి, వెంకట్ రెడ్డి, చెన్నరెడ్డి, మల్లేశం, కళ్యాణి ప్రశాంత్, నాయకులు, గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# అప్పనపల్లిలో బెల్ట్ షాపుపై దాడి

**భారీగా మద్యం స్వాధీనం**

**నిర్వాహకుడిపై కేసు నమోదు**

దుబ్బాక ప్రతినిధి, ఏప్రిల్ 08, నీలగిరి వార్త

సిద్దిపేట కమిషనరేట్ టాస్క్ఫోర్స్ బృందం అక్రమ మద్యం విక్రయాలపై ఉక్కుపాదం మోపింది. విశ్వసనీయ సమాచారం మేరకు దుబ్బాక పోలీస్ స్టేషన్ పరిధిలోని అప్పనపల్లి గ్రామంలో అక్రమంగా నిర్వహిస్తున్న బెల్ట్ షాపుపై టాస్క్ఫోర్స్ పోలీసులు, దుబ్బాక పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో మొత్తం 26.09 లీటర్ల మద్యంను సీజ్ చేసి దుబ్బాక పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అప్పనపల్లి గ్రామానికి చెందిన మెరుగు సత్యనారాయణ (48), తండ్రి బాలగౌడ్, తన నివాసంలోనే అక్రమంగా మద్యం విక్రయాలు నిర్వహించడంతో పాటు సిట్టింగ్ ఏర్పాటు చేసినట్లు గుర్తించారు. ఈ మేరకు సంబంధిత వ్యక్తిపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు దుబ్బాక ఎస్ఐ కీర్తిరాజు తెలిపారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అక్రమ మద్యం విక్రయాలు జరిపే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఎస్ఐ కీర్తిరాజు హెచ్చరించారు.



# వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్‌పై దారిదోపిడీ ముఠా దాడి: తృటిలో తప్పిన ముప్పు

**నీలగిరి వార్త ప్రతినిధి షాద్ నగర్**

షాద్‌నగర్/కాచిగూడ: రైలును ఆపి భారీ దోపిడీకి పాల్పడాలని పక్కా ప్లాన్ వేసిన ఓ దారిదోపిడీ ముఠా కుట్రను లోకో పైలట్ అప్రమత్తతతో భగ్నం చేశారు. ప్లాన్ బెడిసికొట్టడంతో ఆగ్రహించిన దుండగులు రైలుపై రాళ్లతో విరుచుకుపడ్డారు. ఈ ఘటన మంగళవారం రాత్రి షాద్ నగర్ సమీపంలోని తిమ్మాపూర్ స్టేషన్ వద్ద చోటుచేసుకుంది. ఘటన వివరాల్లోకి వెళ్తే..?కాచిగూడ నుంచి చిత్తూరు వెళ్తున్న వెంకటాద్రి సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ (రైలు నంబర్ 12797) మంగళవారం రాత్రి తిమ్మాపూర్ స్టేషన్ సమీపానికి చేరుకుంది. అప్పటికే అక్కడ మాటు వేసిన 30 నుంచి 40 మంది సభ్యులు గల భారీ ముఠా, రైలును ఎలాగైనా ఆపాలనే ఉద్దేశంతో పట్టాలపై పెద్దపెద్ద రాళ్లను అడ్డుగా ఉంచారు.?రైలు పట్టాలపై రాళ్లను గమనించిన లోకో పైలట్, రైలును ఆపితే పెను ప్రమాదం పొంచి ఉందని భావించి, అప్రమత్తతతో రైలును వేగంగా ముందుకు పోనిచ్చారు. రైలు ఆగకుండా వెళ్లడంతో కంగుతిన్న దుండగులు ఒక్కసారిగా రైలుపైకి రాళ్ల వర్షం కురిపించారు. ఈ దాడిలో ఎక్స్‌ప్రెస్‌లోని ఏసీ కోచ్ కిటికీ అద్దాలు ధ్వంసమయ్యాయి. ఒక్కసారిగా జరిగిన ఈ దాడితో నిద్రలో ఉన్న ప్రయాణికులు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు.?పోలీసులపై సైతం రాళ్ల దాడి?రైలులో ఉన్న రైల్వే రక్షణ దళం సిబ్బంది తక్షణమే కాచిగూడ పోలీసులకు సమాచారం అందించారు. రంగంలోకి దిగిన పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని నిందితులను పట్టుకునేందుకు ప్రయత్నించగా, ముఠా సభ్యులు పోలీసులపై కూడా రాళ్లతో దాడికి తెగబడ్డారు. చీకటిని ఆసరాగా చేసుకుని మెజారిటీ నిందితులు పరారవ్వగా, పోలీసులు వెంబడించి ఇద్దరు మహిళలను అదుపులోకి తీసుకున్నారు.?దర్యాప్తు వేగవంతం?ఈ ఘటనపై కాచిగూడ రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పరారీలో ఉన్న మిగిలిన ముఠా సభ్యుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ప్రయాణికుల భద్రత దృష్ట్యా ఈ మార్గంలో పెట్రోలింగ్‌ను మరింత కట్టుదిట్టం చేయాలని రైల్వే అధికారులు నిర్ణయించారు.



# సర్వే నంబర్ 111లో అక్రమ నిర్మాణాలపై చర్యలు చేపట్టాలి.

## - కమిషనర్ కు ఫిర్యాదు చేసిన కౌన్సిలర్లు

**తాండూరు, ఏప్రిల్ 8 నీలగిరి వార్త**

: తాండూర్ పట్టణంలోని సర్వే నెంబర్ 111 లో అక్రమ నిర్మాణాలపై వెంటనే చర్యలు చేపట్టాలని బిఆర్ఎస్ కౌన్సిలర్లు మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేశారు. తాండూర్ పట్టణంలోని సర్వే నెంబర్ 111 లో విజయ విద్యాలయ ఉన్నత పాఠశాల భూమిలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం జరుగుతుందని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ నిర్మాణం పేరుతో పాఠశాల స్థలానికి కూడా అక్రమంగా ఆక్రమించుకోవడం జరుగుతుందన్నారు. ఈ స్థలం వివాదం కోర్టులో కేసు కొనసాగుతుండగా, కోర్టు ఆదేశాల ధిక్కరిస్తూ నిర్మాణాలు చేపడుతున్నారని ఫిర్యాదు చేశారు. ప్రభుత్వ భూమి, పాఠశాల స్థలాన్ని అక్రమంగా ఆక్రమించి వాణిజ్య ప్రయోజనాల కోసం వినియోగించడం ప్రజా ప్రయోజనాలకు, విద్యా వ్యవస్థకు, చట్టాలకు విరుద్ధంగా ఉందని పేర్కొన్నారు. ఈ అక్రమ నిర్మాణాల వెంటనే నిలిపివేయాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ, పాఠశాల భూమిని తిరిగి స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజల ఆస్తులు రక్షించడంలో అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని కౌన్సిలర్లు, నాయకులు ఇర్షాద్, జావీద్, అనిల్, యోగి, రుద్రు పటేల్ , సంతోష్ గౌడ్, అనంత్ రెడ్డి, ఎజాజ్, రాజు తదితరులు ఫిర్యాదు చేశారు.



# అంగరంగ వైభవంగాకొనసాగుతున్న శ్రీ భద్రేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

**తాండూరు, ఏప్రిల్ 8 నీలగిరి వార్త :**

శ్రీ భద్రేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగాకొనసాగుతున్నాయి. బుధవారం రాత్రి జాతర ఉత్సవ కమిటీ అధ్యక్షులు మేడి మహేష్కుమార్ , దేవాలయ ఈవో శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో శ్రీ భావిగి భద్రేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు, పల్లకి సేవలు కొనసాగుతున్నాయి.మొదటి రోజు భద్రేశ్వర స్వామి ఉత్సవ విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించి పల్లకి సేవను వైభవంగా నిర్వహించారు. రాత్రి 11 గంటల తర్వాత ప్రారంభమైన ఈ పల్లకి సేవ అర్ధరాత్రి రెండు గంటల వరకు భక్తిరసంతో కొనసాగింది. పల్లకి సేవకు ముందు భజనలు, ఆటపాటలతో వాతావరణం భక్తిమయంగా మారింది. ముఖ్యంగా ఒగ్గు కళాకారుల విన్యాసాలు, పురంతాయాల ఆటపాటలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి.ఈ వేడుకల్లో వీరశైవ సమాజం సభ్యులు, పట్టణ ప్రముఖులు , భారీ సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారికి ఘన స్వాగతం పలికారు. భక్తులు శ్రీ భావిగి భద్రేశ్వర మహారాజ్ కి“హర హర మహాదేవ” నినాదాలతో మారుమోగింది.భక్తులకు సేవ చేయడంలో వివిధ సమాజాలు ముందుండాయి. నగరేశ్వర భజన మండలి, వీరశైవ సమాజం, ఆర్యవైశ్య సమాజం సభ్యులు అడుగడుగునా అల్పాహారాలు ఏర్పాటు చేసి భక్తులకు అందించారు. మరికొందరు భక్తులు టీ, మంచినీళ్లు అందిస్తూ సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.






# చించల్పేట్ గ్రామంలో బెల్ట్ షాపులను మూసివేయాలి

ఎక్సైజ్ అధికారులను కలిసి అమ్ముతున్న వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలి

గ్రామ సర్పంచ్ అనుసూజ అనంత రాములు

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట మండలం**



నవాబుపేట్ మండలం చంచల్పేట్ గ్రామంలో విచ్చలవిడిగా మందు విక్రయిస్తున్నారని గ్రామంలో చాలా కుటుంబాలు వీధిన పడుతున్నాయి తాగుడుకు బానిసై కుటుంబంలో చాలా గొడవలు పడుతున్నారని వారి సంసారాలు వీధిన పడుతున్నాయి అదేవిధంగా గ్రామంలో యువకులు తాగుడుకు బానిసలై గ్రామంలో గొడవలకు దారికి తీస్తున్నారు. చించల్పేట్ గ్రామంలో రాత్రి 11 12 గంటల వరకు యధావిధిగా మద్యం విక్రయం జరుగుతుందని తెలిపారు గ్రామంలో వెంటనే బెల్ట్ షాపులను మూసివేసి అమ్ముతున్న వారిపై తగిన చర్యలు తీసుకోవాలని గ్రామ సర్పంచ్ అనసూయ అనంత రాములు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ బి బాలరాజ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు పాండురంగారెడ్డి, కామిని వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హఫీజ్ పేట్ డివిజన్ యువనాయకుడు నిమ్మల ధాత్రీనాథ్ గౌడ్ జన్మదిన వేడుకలు.

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త .**

ఎన్ ఎం జి చారిటబుల్ ట్రస్ట్ సభ్యుడు హఫీజ్ పేట్ డివిజన్ యువనాయకుడు నిమ్మల ధాత్రీనాథ్ గౌడ్ జన్మదిన వేడుకలు బుధవారం రోజు మియాపూర్ లోని అయన కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఆయన అభిమానులు, శ్రేయోభిలాషులు హాజరై కేక్ కట్ చేసి, శాలువాల తో సత్కరించి జన్మ దిన శుభాకాంక్షలు తెలిపారు. ఏ స్వార్థం లేకుండా ప్రజల కష్టాలు తీర్చే నాయకుడు ధాత్రినాథ్ గౌడ్ ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఆర్ఎంపీ పి ఎంపి వైద్యుల సంఘం తెలంగాణ రాష్ట్ర జనరల్ సెక్రటరీ రమేష్ గౌడ్ , జనప్రియ శ్రీనివాస్, గౌతమ్, హరికృష్ణ, రామకృష్ణ, సుధాకర్, సుధీర్,విజయ్, విష్ణు, శ్రీచరణ్, తరుణ్, విల్సన్ , సీనియర్ జర్నలిస్టులు శ్రీనివాస్ గౌడ్, బండి రామకృష్ణ గౌడ్, జెల్ల విజయ్ కుమార్ ,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.






# నాగార్జున పాఠశాలలో మహిళలకు స్వయం ఉపాధి కోసం ఉచిత టైలరింగ్ కార్యక్రమం..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త..**

రాయదుర్గం, దర్గా, మదర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎ. భరత్ కుమార్ గౌడ్ గచ్చిబౌలి డివిజన్ కంటెస్టెంట్ కార్పొరేటర్ సహకారంతో మహిళలందరి కోసం స్వయం ఉపాధిని ఏర్పాటు చేసుకొని తమకాలపై తాము నిలబడేటట్లుగా ఒక చక్కని అవకాశం కల్పిస్తున్నారు. ఈ కార్యక్రమం బుధవారం రోజు పాఠశాల ఆవరణలో ప్రారంభోత్సవానికి విచ్చేసిన మహిళలందరూ తమ పేర్లను నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మదర్ ఫౌండేషన్ చైర్ పర్సన్ సంధ్యా రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా.ఆమె మాట్లాడుతు మహిళల కోసం ఇంతటి చక్కని కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందుకు తాను కూడా ఆనందాన్ని వ్యక్తం చేశారు. మహిళలందరికీ ఇది ఒక్క గొప్ప అవకాశం అని చెప్పారు. ఈ ట్రైనింగ్ కి 13 రకాలుగా ఉపయోగపడే కావలసిన సామాగ్రి (మెటీరియల్) అంతా కూడా ఏ .భరత్ కుమార్ గౌడ్ గారు అందజేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమానికి 200 పైగా మహిళలు విచ్చేసి తమ పేర్లు నమోదు చేసుకోవడానికి ముందుకు వచ్చారు. ఇంకా ఎంతోమంది ముందుకు రావడానికి కూడా ఆసక్తి చూపుతున్నారని భరత్ కుమార్ తెలిపారు.ఇలాంటి కార్యక్రమం నానక్ రామ్ గూడ లో కూడా ప్రారంభం చేస్తామని చెప్పారు .ఇలాంటి అవకాశం మహిళలందరూ కూడా సద్వినియోగం చేసుకొని వారి ఉపాధిని కల్పించుకోవాలనీ సూచించారు.




# కేసులు పెట్టి భయపెట్టాలనే కుట్రలు చట్టపరంగా ధీటుగా ఎదుర్కొంటున్న బీఆర్ఎస్.

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త .**

మియాపూర్ పోలీస్ స్టేషన్‌కు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మరబోయిన రవి యాదవ్ హాజరై, తనపై నమోదు చేసిన అసత్య, అక్రమ కేసుకు సంబంధించి జారీ చేసిన నోటీసుకు సమాధానంగా లిఖితపూర్వకంగా వివరణ ఇచ్చారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ లీగల్ టీమ్ సభ్యులు అడ్వకేట్ లక్ష్మణ్ తో కలిసి మియాపూర్ సీఐకి అధికారిక రిప్లై లెటర్ సమర్పించారు.అదేవిధంగా, ఎమ్మెల్యే అరికాపూడి గాంధీ అనుచరులు నమోదు చేసిన తప్పుడు కేసును రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ, బీఆర్ఎస్ లీగల్ టీమ్ హైకోర్టు, సుప్రీంకోర్టు తీర్పులను పోలీసులకుసమర్పించింది. ఈ సందర్భంగా రవి యాదవ్ ధీటుగా స్పందిస్తూ “ప్రజల సమస్యలు లేవనెత్తితే కేసులు పెట్టడం కాంగ్రెస్ ప్రభుత్వానికి అలవాటైంది.ఒక్క కేసు పెడితే భయపడతామనుకుంటే అది వారి అజ్ఞానం!”మేము భయపడే వాళ్లం కాదు చట్టపరంగా కూడా, ప్రజల మధ్య కూడా పోరాటం కొనసాగుతుంది రవి యాదవ్ కి అండగా నిలుస్తూ శేరిలింగంపల్లి బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు సీనియర్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో మియాపూర్ పోలీస్ స్టేషన్‌కు చేరుకుని ఐక్యతను చాటారు.ఈ కార్యక్రమంలో అడ్వకేట్ శుభరాజ్, వాలా హరీష్ రావు, ఎర్రబెల్లి సతీష్ రావు, నవతా రెడ్డి, గోపురాజు శ్రీనివాస్ రావు, నిమ్మల రామకృష్ణ గౌడ్, రోజా, కిరణ్, విజయ్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, ఆర్. కార్తికేయ, అలావుద్దీన్ పటేల్, సురేష్ యాదవ్, శ్రీకాంత్, సంగారెడ్డి, షేక్ జమీర్, శివరాజ్ ముదిరాజ్, మల్లేష్, గణేష్ రెడ్డి, మజిత్, సంతోష్ నాయుడు, ముజీబ్, శ్రీనివాస్ రావ్ తదితరులు పాల్గొన్నారు.



# అట్టడుగు వర్గాల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం..

షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..

ఏం.బి.సి కులాల అభివృద్ధి కార్పొరేషన్ పై సమీక్ష సమావేశం నిర్వహించిన ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్..

**నీలగిరి వార్త ప్రతినిధి షాద్ నగర్**

నేడు తెలంగాణ అసెంబ్లీ లో ఏం.బి.సి కులాల అభివృద్ధి కార్పొరేషన్ అమలు చేస్తున్న పథకాల పైన షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ సంస్థల ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ గారి నేతృత్వంలో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది.తెలంగాణ నాయి బ్రాహ్మణ కార్పొరేషన్,రజక ఫెడరేషన్ కార్పొరేషన్ లు అమలుచేస్తున్న పథకాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ గారు మాట్లాడుతూ...రాష్ట్ర వ్యాప్తంగా 36,526 మంది నాయి బ్రాహ్మణుల మాత్రమే ఉచిత విద్యుత్తు లబ్ధిదారులు ఉండటం పట్ల విస్మయం వ్యక్తం చేశారు.ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్న కానీ సంక్షేమ పథకాలు లబ్దిదారులకు అందడం లేదని అన్నారు.అదేవిధంగా వెనుకబడిన తరగతుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది. కావున ప్రభుత్వం కేటాయిస్తున్న బడ్జెట్ ను వినియోగించుకొని ప్రజలకు చేరేటట్లు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంలో ఉన్న ఉన్నత అధికారులపై ఉందని తెలిపారు. అందుకు అనుగుణంగా వివిధ పథకాలను ఎలాంటి అవరోధాలు లేకుండా అమలు చేసే బాధ్యత తీసుకోవాలని కోరారు. అందుబాటులో ఉన్న బడ్జెట్ ల్యాప్స్ కావటం జరగకూడదని అన్నారు. అతి త్వరలో బీసీ సంక్షేమ శాఖ అధికారులతో బీసీ ఏ ఉప కులాలతో నియోజకవర్గ స్థాయిలో సమావేశాలు నిర్వహించి వారి ఆర్థిక స్థితిగతులపై నివేదిక తీసుకొని ఆ ఉప కులాలకు ప్రజలకు మేలు జరిగే విధంగా ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తామని వెల్లడించారు. ఈ సమావేశంలో శాసన సభ్యులు తోట లక్ష్మీకాంత రావు,పట్లోల సంజీవ రెడ్డి,బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ మాయాదేవి,బీసీ సంక్షేమ శాఖ చీఫ్ ఎక్జిక్యూటివ్ ఆఫీసర్ అలోక్ కుమార్, బీసీ ఫైనాన్స్ కమిషన్ మేనేజింగ్ డైరెక్టర్ మల్లయ్య భట్టు,నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ఇందిరా, అసెంబ్లీ డిప్యూటీ సెక్రెటరీ రఘుమ రెడ్డి, ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ మాధవి, తదితరులు పాల్గొన్నారు..



# ఎలుగుబంటి మాస్కుతో మనిషి.. కోతులు పరార్.

## కందుల వారి గూడెం గ్రామంలో వినూత్న ఆలోచన.

నేరేడుచర్ల ప్రతినిధి నీలగిరి వార్త ఏప్రిల్ 9.

నేరేడుచర్ల మండల వ్యాప్తంగా ఉన్న పలు గ్రామాల్లో కోతుల బెడద తీవ్రంగా ఉండటంతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతూ పలు సమస్యలు ఎదుర్కొంటున్నారు కోతుల దాడులతో వంట నష్టం గృహాలలో వ్యాపార కేంద్రాల్లో ఆహార పదార్థాలు తినుబండారాలు ధ్వంసం చేస్తూ రోడ్డు వెంట వెళ్లి వాహన చోదకుల పై దాడులు చిన్నపిల్లలపై వృద్ధులపై దాడులు ఇలాంటి సంఘటనలతో సతమతమై నానా ఇబ్బందులు పడుతున్న ప్రజలు కోతులను తరలించేందుకు నానా ప్రయత్నాలు చేశారు ఈ నేపథ్యంలో కందుల వారి గ్రామంలో వినూత్న ఆలోచనతో గ్రామపంచాయతీ వారి ఆధ్వర్యంలో ఎలుగుబంటి మాస్క్ ను తెప్పించి ఒక మనిషి ధరించి గ్రామంలో తిరిగేటట్లుగా ఏర్పాటు చేశారు ఆ మనిషి ఆ ఎలుగుబంటి మాస్క్ ను ధరించి ఊరంతా తిరుగుతుండగా కొంతమేరకు కోతులు వినూత్న వేషధారణను చూసి కోతులు పరారయ్యాయి దీనితో గ్రామ ప్రజలు కోతుల బెడద నుండి కొంతమేరకు ఉపశమనం పొందుతామని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.





# కోతుల బెడద నుండి పట్టణ ప్రజలకు విముక్తి: మున్సిపల్ చైర్‌పర్సన్ పున్నా శైలజ వెంకటేశ్వర్లు

ఇచ్చిన మాట నిలబెట్టుకున్న చైర్‌పర్సన్

కోతులను మున్ననూరు ఫారెస్ట్కు తరలించడం జరిగింది

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలో గత కొంతకాలంగా ప్రజలను కంటిమీద కునుకు లేకుండా చేస్తున్న కోతుల బెడదను నివారించేందుకు మున్సిపల్ యంత్రాంగం నడుం బిగించింది. మున్సిపల్ చైర్‌పర్సన్ పున్నా శైలజ వెంకటేశ్వర్లు ప్రత్యేక చొరవతో పట్టణంలో కోతుల నివారణ చర్యలు చేపట్టారు. ఎన్నికల సమయంలో మరియు కౌన్సిల్ సమావేశాల్లో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు, కోతుల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతానని చెప్పిన చైర్‌పర్సన్, ఆ దిశగా వేగంగా అడుగులు వేశారు. పట్టణంలోని వివిధ వార్డుల్లో సంచరిస్తూ ప్రజలను భయాందోళనకు గురిచేస్తున్న కోతులను పట్టుకోవాలని అధికారులను ఆదేశించారు. 55 కోతుల బంధనం - అడవిలోకి తరలింపు మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్ పర్యవేక్షణలో, ఇతర ప్రాంతాల నుండి వచ్చిన ప్రత్యేక కోతులు పట్టే బృందం పట్టణంలో గాలింపు చేపట్టింది. బుధవారం నాటికి సుమారు 55 కోతులను చాకచక్యంగా పట్టుకున్నారు. పట్టుబడ్డ ఈ కోతులను సురక్షితంగా దూరంగా ఉన్న అడవి ప్రాంతంలో వదిలిపెట్టారు. "ప్రజల భద్రతే మా ప్రథమ ప్రాధాన్యత. పట్టణంలో కోతుల వల్ల ప్రజలు, ముఖ్యంగా పిల్లలు ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో ఈ చర్యలు చేపట్టాం. రాబోయే రోజుల్లో మిగిలిన



కోతులను కూడా పట్టుకుని అడవికి తరలిస్తాం."--- పున్నా శైలజ వెంకటేశ్వర్లు, మున్సిపల్ చైర్‌పర్సన్ఈ కార్యక్రమంలో మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ శంకర్ అధికారులు, కౌన్సిలర్లు మరియు సిబ్బంది పాల్గొన్నారు. కోతుల బెడద నుండి ఉపశమనం కల్పించినందుకు పట్టణ ప్రజలు చైర్‌పర్సన్ పున్నా శైలజకు మరియు మున్సిపల్ అధికారులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

# మునగాల పోలీస్ వినూత్న ఆలోచన.

**వేసవిలో పశువుల వల్ల జరిగే రోడ్డు ప్రమాదాల నివారణకు గేదల కొమ్ములకు రెడ్ రేడియం స్టికర్స్.**

**మునగాల సర్కిల్ ఇన్స్పెక్టర్ డి రామకృష్ణారెడ్డి**

**జాతీయ రహదారి వెంబడి ఉన్న గ్రామం ముకుందాపురంలో కార్యచరణ.**

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఏప్రిల్ 08

మునగాల:మండలపరిధి జాతీయ రహదారి 65 పై వేసవికాలంలో పశువుల వల్ల జరిగే రోడ్డు ప్రమాదాలను అరికట్టడంలో భాగంగా మునగాల మండల పోలీసులు వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. మునగాల మండల పరిధి జాతీయరహదారి 65 పై ప్రతి వేసవికాలంలో రాత్రిళ్ళు అధికంగా రోడ్డు ప్రమాదాలు సంభవించి పశువులు, ప్రయాణికులు మృత్యువాత పడుతున్నారని దీనిని నివారించడం కోసం మునగాల పోలీసులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ నరసింహ ఆదేశించారు.

దీనిపై ప్రత్యేక చర్యలు తీసుకొని మునగాల మండల పోలీసులు బుధవారం ముకుందాపురం గ్రామంలో గేదెలకు రెడ్ రేడియం స్టిక్కర్లు అందించడం జరిగింది ఈ రెడ్ రేడియం స్టిక్కర్లు వల్ల రాత్రిళ్ళు వాహనదారులకు పశువులు కనిపించి ప్రమాదాలను తప్పించవచ్చని మునగాల సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణారెడ్డి తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామసర్పంచి రాములమ్మ మునగాల సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణారెడ్డి, స్థానిక ఎస్సై ప్రవీణ్ కుమార్, జాతీయ రహదారుల అధికారి ఫణీంద్ర, మునగాల పశువు వైద్యాధికారి భాస్కర్, హరిత, నరసింహారావు, గోపాలమిత్ర నాగరాజు, సైదులు, తదితరులు పాల్గొన్నారు.







# నరసింహులగూడెం గ్రామంలోమొక్కజొన్న పంట కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి.

## జిల్లా కలెక్టర్ తేజస్ నందాలాల్ పవర్,కు, వినతిపత్రం అందజేసిన గ్రామసర్పంచ్ శ్రీమతి కుంచం ఇందిరా నరసయ్య...

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఏప్రిల్ 08

మునగాల:మండలపరిధిలోని నర్సింహులగూడెం గ్రామంలో మొక్కజొన్న పంట పండించిన రైతుల సౌకర్యార్థం గ్రామంలో మొక్కజొన్న పంటను కొనుగోలు చేసేందుకు కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని నరసింహులగూడెం గ్రామసర్పంచ్ కుంచం ఇందిర నరసయ్య, జిల్లాకలెక్టర్ తేజస్ నందాలాల్ పవర్,కి విజ్ఞప్తిచేశారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ శ్రీ తేజస్ నందాలాల్ పవర్ గారిని కలిసి వినతి పత్రం అందించడం జరిగింది ఈ సందర్భంగా సర్పంచ్ కుంచం ఇందిరా నరసయ్య గారు మాట్లాడుతూ గ్రామంలో చాలామంది రైతులు సుమారు 400 ఎకరాలలో మొక్కజొన్న పంట వేశారని అన్నారు పంట దిగుబడి ఏపుగా వచ్చిన సందర్భంలో పంట కొనుగోలు చేయడం కోసం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు కలెక్టర్ గారు స్పందించి మార్క్ ఫైడ్ అధికారులతో మాట్లాడి రెండు మూడు రోజుల్లో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేస్తామని తెలిపారు రైతాంగానికి ఇబ్బందులు కలగకుండా వారికి సరైన మద్దతు ధర వచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా కలెక్టర్ గారి సూచన మేరకు అడిషనల్ కలెక్టర్ గారిని కలిసి అతిత్వరలో సమస్యను పరిష్కారం చేసే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ మొగిలిచర్ల సీతారాములు, సిపిఎం పార్టీ జిల్లాకార్యదర్శివర్గ సభ్యులు కోట గోపి, సిపిఎం గ్రామ కమిటీ కార్యదర్శి మాజీ సర్పంచ్ జూలకంటి కొండారెడ్డి, వార్డు మెంబర్ మొగిలిచర్ల రమేష్, రైతులు ఎస్కే దస్తగిరి, ఎస్కే సైదా, గొల్లపూడి వీరబాబు, జూలకంటి రాజశేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.





# ఉచిత వైద్యఆరోగ్యశిబిరాన్ని ప్రారంభించిన సర్పంచ్ కొలిశేట్టి రాంబాయమ్మ బుచ్చిపాపయ్య..

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఏప్రిల్ 08

మునగాల: మండల పరిధిలోనితాడ్వాయి గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో రేపాల వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని స్థానిక సర్పంచ్ కొలిశెట్టి రాంబాయమ్మ బుచ్చిపాపయ్య ప్రారంభించి మాట్లాడారు..ఈ వైద్య శిబిరంలో సుమారు 150 మంది వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని వైద్యులు తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి కొలిశెట్టి బుచ్చి పాపయ్య, మాజీ సర్పంచ్ లక్యా నాయక్ వార్డు సభ్యులు మళోత్ లక్ష్మి, మహేష్, లాలమ్మ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# దాడలో విధులు బహిష్కరించి ఆందోళన చేసిన న్యాయవాదులు.

## దుండగులను కఠినంగా శిక్షించాలి..

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఏప్రిల్ 08

మునగాల: ఏ.పీ.లో యువ న్యాయవాది పూజారి ఎల్లయ్య హత్యను నిరసిస్తూ బుధవారం కోదాడలో న్యాయవాదులు విధులు బహిష్కరించి ఆందోళన చేపట్టారు. హత్యకు కారకులైన వారిని ప్రభుత్వం వెంటనే అరెస్టు చేసి చట్టపరంగా శిక్షించాలని న్యాయవాది కుటుంబాన్ని అన్ని రకాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. న్యాయం కోసం పోరాడే న్యాయవాదులకే రక్షణ లేకపోతే సామాన్యుల పరిస్థితి ఏమిటని వారు ప్రశ్నించారు. ఏపీ ప్రభుత్వం ఈ ఘటనను సీరియస్‌గా తీసుకొని ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా విచారణ జరిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బార అసోసియేషన్ ఉపాధ్యక్షులు గట్ల నరసింహారావు, ప్రధాన కార్యదర్శి రామిశెట్టి రామకృష్ణ, కోశాధికారి కోదూరు వెంకటేశ్వరరావు, లైబ్రరీ సెక్రటరీ గాలి శ్రీనివాస్ నాయుడు, సీనియర్ న్యాయవాదులు నాగార్జున, సుధాకర్ రెడ్డి, రంగారావు, కాకర్ల వెంకటేశ్వర్లు, హేమలత, రంజాన్ పాషా, నాగుల్ పాషా,హనుమంతరావు, పెద్దబ్బాయి, అబ్దుల్ రహీం,ఉయ్యాల నరసయ్య, రియాజ్, తాటి మురళి, రమేష్ బాబు, శరత్ కుమార్ తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.



# జిల్లా జడ్జిని కలిసిన నూతనంగా ఎన్నికైన కోదాడ బార్ అసోసియేషన్ కార్యవర్గం

మునగాల ప్రతినిధి నీలగిరి వార్త ఏప్రిల్ 08

మునగాల:సూర్యాపేట పట్టణంలో జిల్లా కోర్టు నందు బుధవారం కోదాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి ఆదేశానుసారం జిల్లా జడ్జి పి లక్ష్మీ శారదను నూతనంగా ఎన్నికైన కోదాడ బార్ అసోసియేషన్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా కోదాడలో నూతన కోర్టు భవనం సముదాయ నిర్మాణ పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తిచేసే విధంగా సహకరించాలని కోరారు మరియు కోదాడ కోర్టులలో కావలసిన సిబ్బందిని నియమించాలని కోరారు. మరియు న్యాయవాదుల సమస్యలపై వారికి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు గట్ల నర్సింహారావు ,ప్రధాన కార్యదర్శి రామిశెట్టి రామకృష్ణ, జాయింట్ సెక్రెటరీ జానీ పాషా, ట్రెజరర్ కోడూరూ వెంకటేశ్వరరావు, గాలి శ్రీనివాస్ నాయుడు, సీనియర్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ షేక్ రంజాన్ భాష , బెడుద దుర్గ,పోలూరి హేమలత, ఓరుగంటి ధనలక్ష్మి,ఎస్ కే నాగుల్ పాషా, పిడతల హనుమంతరావు, చెన్న పెద్దబ్బాయి తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలి.

నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం...

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని నేలకొండపల్లి తహశీల్దార్ జీ.రాంప్రసాద్ సూచించారు. మండలం లోని మోటాపురం మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ను బుధవారం సందర్శించారు. కొనుగోలు గురించి నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాదారు... రైతులకు కనీస సౌకర్యాలు కల్పించాలని ఆదేశించాయి /కొనుగోలు కేంద్రం గురించి విస్తృతంగా ప్రకాశం ఛేయాజని సూచించారు. వైదులు దళారులను ఆశ్రయించకుండా కేంద్రం ను వినియోగించుకోవాలని సూచించారు. ఎండ త్రీవత వలన రైతులకు నీడ సౌకర్యం కల్పించాలని ఆదేశించారు. రైతులు నాణ్యత ప్రమాణాలు పాటించేలా వారికి అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఏలూరి రామారావు, మండల రెవిన్యూ ఇన్సెపెక్టర్ అల్లం రవికుమార్. మోటాపురం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం సీఈవో వాసంశెట్టి రంగారావు తదితరులు పాల్గొన్నారు.



# ఫీజుల కోసం విద్యార్థులపై మానసిక దాడి

**పరీక్షల సాకుతో విద్యార్థులను వేధిస్తున్న ప్రయివేట్ విద్యా సంస్థలు**

**జేరిపోతుల జనార్ధన్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి**

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 08, నీలగిరి వార్త



: సిద్ధిపేట జిల్లాలో ప్రైవేట్ విద్యాసంస్థలు విద్యను వ్యాపారంగా మార్చేస్తూ విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటున్నాయని విద్యార్థుల భవిష్యత్తుకు నిలయాలుగా ఉండాల్సిన పాఠశాలలు నేడు కేవలం ఫీజుల వసూలు కేంద్రాలుగా మారిపోవడం విచారకరమని ఏఐఎస్ఎఫ్ సిద్దిపేట జిల్లా కార్యదర్శి జేరిపోతుల జనార్ధన్ అన్నారు. బుధవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ విద్యా సంవత్సరం చివరి మాసంలో వార్షిక పరీక్షలు ఉంటాయని, సంవత్సరం అంత చదువుకున్న విద్యార్థులు వార్షిక పరీక్షలలో తమ ప్రతిభను తెలుసుకోవడానికి దోహద పడే పరీక్షలకు సన్నద్ధం అవుతుంటే పరీక్షల సమయంలో విద్యార్థులను ప్రోత్సహించాల్సింది పోయి, ఫీజులు చెల్లించలేదన్న నెపంతో వారిని మానసిక వేదనకు కొన్ని ప్రయివేటు, కార్పోరేట్ పాటశాలలు గురిచేస్తున్నాయని ఆయన అన్నారు. విద్యాశాఖ నిబంధనలను పాటించడంలో వైఫల్యం చెందే విద్యాసంస్థలు ఫీజుల వసూలులో మాత్రం నిక్కచ్చిగా ఉంటారని ప్రభుత్వ ఆదేశాలను బేకతార్ చేసి అధిక ఫీజులు వసూలు చేయడమే కాకుండా ఇంకా ఫీజుల కోసం పిల్లలను మానసికంగా గురి చేయడమే విద్యా బోధన అందిస్తున్నామని చెప్పడం సబబు కాదని ఆయన అన్నారు. ఫీజుల కోసం అభంశుభం తెలియని విద్యార్థులను క్లాసుల నుండి బయటకు పంపి, ప్రిన్సిపల్ గది ముందు గంటల తరబడి నిలబెట్టడం వారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడమే అన్నారు. అంతటితో ఆగకుండా, విద్యార్థుల చేతికే ఫోన్లు ఇచ్చి వారి తల్లిదండ్రులకు ఫోన్ చేయించి ఫీజులు అడగాలని ఒత్తిడి చేయడం అత్యంత అమానుషమైన చర్య అన్నారు. తల్లిదండ్రులపై అధిక భారం మోపితే ఏ విధంగా ఫీజులు చెల్లించగలరని ఆయన మాట్లాడారు. పరీక్షల సమయంలో విద్యార్థులు ప్రశాంతంగా చదువుకోవాల్సింది పోయి, ఇలాంటి అవమానాలకు గురికావడం వారిపై తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. అనేక పాఠశాలల్లో ఇదే తరహా ధోరణి కొనసాగుతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. విద్యా హక్కు చట్టాలను తుంగలో తొక్కుతూ, కేవలం ధనార్జనే ధ్యేయంగా సాగుతున్న ఈ ప్రైవేట్ పాఠశాలల ఆగడాలను ఏఐఎస్ఎఫ్ గా తీవ్రంగా వ్యతిరేకిస్తున్నమన్నారు. ఫీజుల పేరుతో విద్యార్థుల వేధింపులను అడ్డుకోకపోతే భవిష్యత్తులో విద్యా వ్యవస్థ మరింత దిగజారిపోయే ప్రమాదం ఉందన్నారు. తక్షణమే విద్యాశాఖ అధికారులు స్పందించి, ఈ విద్యా సంస్థలు అయిన విద్యార్థులను వేధిస్తే తక్షణమే ఆయా పాఠశాలల గుర్తింపును రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# రబీ ధాన్యం కొనుగోళ్లకు సిద్దిపేట జిల్లాలో అన్ని ఏర్పాట్లు పూర్తి

**421 కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి**

**సిద్దిపేట జిల్లా కలెక్టర్ కట్టా హైమావతి**

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 08, నీలగిరి వార్త

రబీ (యాసంగి) సీజన్ 2025-26 వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను జిల్లాలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి వెంటనే కొనుగోళ్లు ప్రారంభించాలని సిద్దిపేట జిల్లా కలెక్టర్ కట్టా హైమావతి అధికారులను ఆదేశించారు.బుధవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ నుంచి నిర్వహించిన జూమ్ సమావేశంలో కలెక్టర్ ఆర్డీవోలు, సివిల్ సప్లై, మెప్మా, డీఆర్డీఏ, తహసీల్దార్లు, డిసిఓ, డిఏఓ, డీఎం మార్కెటింగ్ తదితర అధికారులతో రబీ సీజన్ వరి కొనుగోలు ఏర్పాట్లపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఈ సీజన్‌లో అంచనాలకు మించి ధాన్యం దిగుబడి వచ్చే అవకాశం ఉన్నందున ప్రతి మండలంలో ముందస్తు సమావేశాలు నిర్వహించి కొనుగోలు ప్రక్రియను సమర్థవంతంగా చేపట్టాలని సూచించారు. తహసీల్దార్లు, ఎంపీడీఓలు, ఏపీఎంలు, మహిళా సమాఖ్యలు, మార్కెటింగ్ వ్యవసాయ శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.జిల్లాలోని 421 కొనుగోలు కేంద్రాల్లో గన్ని బ్యాగులు, తేమ కొలిచే యంత్రాలు, తాలు తీసే యంత్రాలు, టార్పాలిన్ షీట్లు, బ్లోయర్లు, తాగునీటి సదుపాయం, టెంట్లు, విద్యుత్ కనెక్షన్లు, వేయింగ్ మిషన్లు, కార్మికులు తదితర అన్ని మౌలిక సదుపాయాలు సిద్ధంగా ఉంచాలని తెలిపారు. ప్రతి కేంద్రాన్ని సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధుల సమక్షంలో ప్రారంభించాలని స్పష్టం చేశారు.మార్కెట్ గోదాముల్లో ఖాళీ స్థలాన్ని గుర్తించి నిల్వ సదుపాయాలు కల్పించడంతో పాటు అవసరమైతే కాటన్ మిల్లులను కూడా వినియోగించుకోవాలని డీఎం మార్కెటింగ్ అధికారులను ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే గోదాములకు తరలించేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందించి ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సివిల్ సప్లై అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో డిఎం సివిల్




# కౌన్సిలర్ గుంటుకు లక్ష్మీ శ్రీనివాస్‌కు నీలం మధు ముదిరాజ్ అభినందనలు

గజ్వేల్ రూరల్, ఏప్రిల్ 08,నీలగిరి వార్త

: గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా 14వ వార్డు కౌన్సిలర్‌గా ఘన విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గుంటుకు లక్ష్మీ శ్రీనివాస్‌ను కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ మెదక్ ఎంపీ కంటెస్టెడ్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ బుధవారం అభినందించారు. ఈ సందర్భంగా నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా వార్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ నాయకత్వంపై ప్రజలు ఉంచిన నమ్మకానికి ఈ విజయం నిదర్శనమని పేర్కొన్నారు.

# ఐలాపూర్ రైతులకు అండగా మంద కృష్ణ మాదిగ





పటాన్చెరు, ఏప్రిల్ 08, నీలగిరి వార్త

:ఐలాపూర్ గ్రామంలో కొనసాగుతున్న భూ వివాదంపై ఎంఆర్‌పీఎస్ అధ్యక్షుడు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. హైకోర్టు న్యాయవాది ముఖీంతో కలిసి ఆయన వివాదంలో ఉన్న భూముల రైతులను పరామర్శించారు.ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన ఆయన, సర్వే నంబర్లు 1 నుంచి 220 వరకు ఉన్న సుమారు 1265 ఎకరాల భూమిలో జరుగుతున్న వివాదంలో పేద రైతులను ఇబ్బంది పెట్టడం తగదని అన్నారు. వివాదాస్పద భూములతో సంబంధం లేని రైతులను ప్రభుత్వం భయభ్రాంతులకు గురిచేయడం దారుణమని విమర్శించారు .కోర్టు పరిధిలో ఉన్న కేసులకు తుది తీర్పు వచ్చేంతవరకు హైడ్రా అధికారులు సంయమనం పాటించాలని సూచించారు. ఇనాం, ప్రభుత్వ భూములకు సంబంధించిన కొన్ని భాగాలు మాత్రమే వివాదంలో ఉన్నాయని, కోర్టు పరిధిలో లేని భూముల విషయంలో రైతుల జోలికి హైడ్రా, రెవెన్యూ అధికారులు వెళ్లకూడదన్నారు.రైతుల చట్టబద్ధ హక్కులకు భంగం కలిగితే సహించబోమని హెచ్చరించారు. కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా దృష్టి సారిస్తే సమస్యలు త్వరగా పరిష్కారం అవుతాయని పేర్కొన్నారు .హైడ్రా సంస్థ తన నియమ నిబంధనలను అతిక్రమిస్తోందన్న అనుమానాలు ఉన్నాయని ఆయన అన్నారు. ఈ నేపథ్యంలో హైడ్రా పనితీరుపై ముఖ్యమంత్రి సమీక్ష జరపాలని డిమాండ్ చేశారు.భూ వివాదాల త్వరిత పరిష్కారం కోసం హైడ్రా పరిధిలో ప్రత్యేక కోర్టు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని సూచించారు. ఇతర అంశాలకు ప్రత్యేక కోర్టులు ఉన్నట్లే, భూవివాదాల పరిష్కారానికి కూడా ప్రత్యేక న్యాయ వ్యవస్థ అవసరమని పేర్కొన్నారు. హైడ్రా అనవసర జోక్యంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రమేయం ఉందనే అనుమానాలు వ్యక్తం చేశారు.

# సాకారమైన బెజుగామ గ్రామస్తుల కళ





**- ఆర్టీసీ బస్సు సౌకర్యాన్ని ప్రారంభించిన డీసీసీ అధ్యక్షురాలు ఆంక్షరెడ్డి**

గజ్వేల్ రూరల్, ఏప్రిల్ 08, నీలగిరి వార్త

:సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం బెజుగామ గ్రామ ప్రజల దశాబ్దాల నిరీక్షణకు తెరపడింది. రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక సహకారంతో బెజుగామ నుండి గజ్వేల్ వరకు ఏర్పాటు చేసిన నూతన ఆర్టీసీ బస్సు సౌకర్యాన్ని సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఆంక్షరెడ్డి బుధవారం ప్రారంభించారు. గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆమె రిబ్బన్ కట్ చేసి, బస్సును జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం గ్రామస్తులతో కలిసి తొలి ప్రయాణం చేశారు. ఈ సందర్భంగా ఆంక్షరెడ్డి మాట్లాడుతూ గ్రామస్థుల రవాణా ఇబ్బందులను గుర్తించి, రవాణా మంత్రి దృష్టికి తీసుకెళ్లగా వారు సానుకూలంగా స్పందించి ఈ బస్సు సౌకర్యాన్ని కల్పించారని అన్నారు. విద్యార్థులు, రైతులు, చిరు వ్యాపారులకు ఈ బస్సు ఎంతో ప్రయోజనకరంగా ఉంటు ందని, ప్రజల అవసరాలను తీర్చడమే మా ప్రభుత్వ లక్ష్యం అన్నారు. బస్సు సౌకర్యం కల్పించడంపై బెజుగామ గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తూ, ప్రభుత్వానికి, ఆర్టీసీ అధికారులకు, ఆంక్షరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బెజుగామ గ్రామ సర్పంచ్ నక్కీర్త గోపాల్, నాయిని యాదగిరి రాష్ట్ర పీసీసీ కార్యదర్శి, నరేందర్ రెడ్డి గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్, విరుపాక శ్రీనివాస్ రెడ్డి కొండపాక మార్కెట్ కమిటీ చైర్మన్, సర్దార్ ఖాన్ గజ్వేల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శివారెడ్డి, శ్రీనివాస్, నక్క రాములు, సమీర్, సర్పంచ్లు అశోక్ రెడ్డి, వెంకట్ రెడ్డి, చెన్నరెడ్డి, మల్లేశం, కళ్యాణి ప్రశాంత్, నాయకులు, గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు, గ్రామ పంచాయతీ ప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# "కాలుష్యం మాకు... అభివృద్ధి మీకా?"





**CSR నిధులపై ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆగ్రహం**

పటాన్చెరు, ఏప్రిల్ 08, నీలగిరి వార్త

: పటాన్చెరు నియోజకవర్గంలోని పరిశ్రమల జూ= నిధులను స్థానిక అభివృద్ధి పనులకు కేటాయించాలని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ ప్రావీణ్యకు బుధవారం వినతి పత్రం అందజేశారు.విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ...1970 దశకంలో పచ్చటి పొలాలు, స్వచ్ఛమైన వాతావరణంతో ఉన్న గ్రామాల్లో పరిశ్రమలు వస్తే ఉపాధి, అభివృద్ధి కలుగుతాయని ఆశతో ప్రజలు స్వాగతం పలికారన్నారు. అయితే ప్రస్తుతం కాలుష్యంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇస్నాపూర్, పాశమైలారం, పటాన్చెరు, జిన్నారం, గుమ్మడిదల, అమీన్‌పూర్ మండలాల్లో బల్క్ డ్రగ్స్, కెమికల్స్, మెడిసిన్, పెస్టిసైడ్స్ పరిశ్రమలు విస్తరించి ఉన్నాయని తెలిపారు. కాలుష్య పరిస్థితులపై సుప్రీంకోర్టు కూడా ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేసి నివేదిక తీసుకుందని గుర్తుచేశారు.2016లో నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాల మేరకు కాలుష్య నివారణ చర్యలు, 200 పడకల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, చెరువుల వద్ద సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ల ఏర్పాటు వంటి సూచనలు చేసినట్లు వివరించారు.పరిశ్రమలు తమ లాభాల్లో 0.5% CSR నిధులను జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలోని ప్రత్యేక ఖాతాలో జమ చేసి స్థానిక అభివృద్ధికి వినియోగించాల్సి ఉండగా... ప్రస్తుతం ఆ నిధులను ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారని ఆరోపించారు."నీళ్లు--నిధులు--నియామకాలు" లక్ష్యంగా ఏర్పడిన తెలంగాణలో స్థానిక నిధులు స్థానికంగానే ఖర్చు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. గత రెండున్నరేళ్లుగా CSR నిధులు అందకపోవడంతో అభివృద్ధి పనులు నిలిచిపోయాయని పేర్కొన్నారు.ప్రభుత్వం వెంటనే స్పందించి పటాన్చెరు ప్రాంతానికి చెందిన CSR నిధులను స్థానికంగా ఖర్చు చేయకపోతే ప్రజా ఉద్యమం తప్పదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్, ప్రభాకర్, సుధాకర్ రెడ్డి, యాదగిరి యాదవ్, దశరథ్ రెడ్డి, వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అపరమేధావి డా. గుగ్గిళ్ళ దివ్యమూర్తికి శాంతినగర్లో ఘనంగా సన్మానం

నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం.

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం కొత్తకొత్తూరు గ్రామానికి చెందిన అపరమేధావి డా. గుగ్గిళ్ళ దివ్యమూర్తికి సూర్యాపేట జిల్లా అనంతగిరి మండలం శాంతినగర్ గ్రామంలో క్రైస్తవ ప్రజలు శాలువాతో ఘనంగా సన్మానించారు. గుగ్గిళ్ళ దివ్యమూర్తి యొక్క ప్రతిభను చూసి ఈ సన్మానం చేసినట్లు క్రైస్తవ ప్రజలు తెలియజేశారు. దివ్యమూర్తి మా ప్రాంతానికి రావడం సంతోషంగా ఉందని శాంతినగర్ ప్రజలు తెలియజేశారు. ఈ సందర్భంగా గుగ్గిళ్ళ దివ్యమూర్తి మాట్లాడుతూ ఈ సన్మానం జరగడం తనకు సంతోషంగా ఉందన్నారు. ఇప్పటి వరకు తనకు 134 వేదికల మీద సన్మానం జరిగిందని దివ్యమూర్తి తెలియజేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో పేతురు, సిద్దెల యాకోబు, జాతీయ ఉత్తమ సామాజిక సేవా అవార్డు గ్రహీత బొడ్డు బాబురావు, కేఫా, క్రైస్తవ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



# రెవిన్యూ సమస్యలను పరిష్కరించాలి.

నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం లో రెవిన్యూ సమస్యలను పరిష్కరించాలని పలువురు పంచాయతీ సర్పంచ్ లు కోరారు. నూతనంగా తహశీల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన జీ.రాంప్రసాద్ ను బుధవారం మండలం లోని వివిధ పంచాయతీ సర్పంచ్లు మర్యాదపూర్వకంగా కలిశారు. తన చాంబర్లో కలిసి ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయా గ్రామాలలో నెలకొన్న రెవిన్యూ సమస్యల గురించి వివరించారు. వాటి పరిష్కారం కొరకు చోరవ తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్ లు రాయపూడి రామారావు, బోయిన వేణు, కుక్కల సరేష్, దుడ్డెల పవన్, బోడ్డు రాంబాబు, కాంగ్రెస్ నాయకులు గరిడేపల్లి రామారావు తదితరులు పాల్గొన్నారు...




# టి యు డబ్ల్యూ జే (ఐ జే యు) వరంగల్ జిల్లా శాఖ 2026 ఉగాది డైరీని ఆవిష్కరించిన.

## వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

వరంగల్: వరంగల్ జిల్లా శాఖ వారు రూపొందించిన ఉగాది డైరీ ని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తన ఛాంబర్ లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు శ్రీరామ్ రామచందర్, ప్రధాన కార్యదర్శి మట్ట దుర్గాప్రసాద్, కోశాధికారి కోదాటి గోపాలకృష్ణ, వరంగల్ జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు కందుల శ్రీధర్, వరంగల్ జిల్లా శాఖ ఉపాధ్యక్షులు జన్నుస్వామి, కూర్మ వెంకటేశ్వర్లు మహాదేవుని జగదీష్, సహాయ కార్యదర్శులు బొమ్మగాని సతీష్ , చింతనూర్ రాజు, బాదావత్ బాలాజీ, కార్యవర్గ సభ్యులు ఎండి బాబర్, ఎండి అబ్దుల్ అక్రం, ఎండి హుస్సేన్ పాషా, పల్లెల్ల సోమేశ్వరరావు, కంచర్ల కుమార్, కందుల శ్రీనివాస్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా సహాయ కార్యదర్శి సిద్ధోజు నితీష్ కుమార్ లు పాల్గొన్నారు.




# ఏబీఎన్ రాధాకృష్ణ వ్యాఖ్యలను ఖండించిన తోట


కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి



తాళ్లపూడి వైయస్ జగన్మోహన్ రెడ్డిని ఉద్దేశించి ఏబీఎన్ రాధాకృష్ణ చేసిన వ్యాఖ్యలు మహిళను అవమానించి అసభ్యకరంగా ఉన్నాయని దీని తీవ్రంగా ఖండిస్తున్నాను అని రాష్ట్ర వైఎస్ఆర్సిపి కార్యదర్శి గోపాలపురం పరిశీలకులు తోట రామకృష్ణ అన్నారు. తోట రామకృష్ణ మాట్లాడుతూ నీ కుటుంబం గురించి కూడా ఒకసారి నీ పలిత్రికలో రాయి.. అప్పుడు నువ్వు నిజమైన జర్నలిలిస్ట్‌వి అవుతావు తప్పుడు రాతలకు బహిరంగంగా క్షమాపణలు చెప్పాలనిఏబీఎన్ రాధాకృష్ణ మహిళల గురించి చేసిన వ్యాఖ్యలు బాధాకరం. జగన్ మోహన్ రెడ్డి నేర్పించిన క్రమశిక్షణ వల్లే వైయస్ఆర్ కాంగ్రెస్ శ్రేణులు శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్నాయి. ఏబీఎన్ రాధాకృష్ణ క్షమాపణ చెప్పకుంటే వైయస్ఆర్ కాంగ్రెస్ నాయకులు, మహిళలు నీకు తగిన రీతిలో బుద్ధి చెబుతారు. ఇలాంటి వికృతమైన రాతలు రాసే రాధాకృష్ణను ఇకపై జర్నలిస్ట్ గా సంబోధించవద్దని పాత్రికేయ లోకానికి విజ్ఞప్తి చేస్తున్నట్టు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి మరియు గోపాలపురం నియోజకవర్గ పరిశీలికులు తోట రామకృష్ణ తెలియచేశారు.

# నాగార్జున ఉన్నత పాఠశాలలో మహిళలకు స్వయం ఉపాధి కోసం ఉచిత టైలరింగ్ కార్యక్రమం ప్రారంభోత్సవం






నీలగిరి వార్త

ఏప్రిల్ 08 శేరిలింగంపల్లి ప్రతినిధి

రాయదుర్గం, దర్గా, మదర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎ. భరత్ కుమార్ గౌడ్ గచ్చిబౌలి డివిజన్ కంటెస్టెంట్ కార్పొరేటర్ సహకారంతో మహిళలందరి కోసం స్వయం ఉపాధిని ఏర్పాటు చేసుకొని తమకాలపై తాము నిలబడేటట్లుగా ఒక చక్కని అవకాశం కల్పిస్తున్నారు. ఈ కార్యక్రమం బుధవారం రోజు పాఠశాల ఆవరణలో ప్రారంభోత్సవానికి విచ్చేసిన మహిళలందరూ తమ పేర్లను నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మదర్ ఫౌండేషన్ చైర్ పర్సన్ సంధ్యా రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా.ఆమె మాట్లాడుతు మహిళల కోసం ఇంతటి చక్కని కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందుకు తాను కూడా ఆనందాన్ని వ్యక్తం చేశారు. మహిళలందరికీ ఇది ఒక్క గొప్ప అవకాశం అని చెప్పారు. ఈ ట్రైనింగ్ కి 13 రకాలుగా ఉపయోగపడే కావలసిన సామాగ్రి (మెటీరియల్) అంతా కూడా ఏ .భరత్ కుమార్ గౌడ్ గారు అందజేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమానికి 200 పైగా మహిళలు విచ్చేసి తమ పేర్లు నమోదు చేసుకోవడానికి ముందుకు వచ్చారు. ఇంకా ఎంతోమంది ముందుకు రావడానికి కూడా ఆసక్తి చూపుతున్నారని భరత్ కుమార్ తెలిపారు.ఇలాంటి కార్యక్రమం నానక్ రామ్ గూడ లో కూడా ప్రారంభం చేస్తామని చెప్పారు .ఇలాంటి అవకాశం మహిళలందరూ కూడా సద్వినియోగం చేసుకొని వారి ఉపాధిని కల్పించుకోవాలనీ సూచించారు.

# అకడమిక్ ఆడిట్ లో జగ్గంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు “ఏ” గ్రేడ్






జగ్గంపేట నీలగిరి వార్త

కాకినాడ జిల్లా ఏప్రిల్ 8

జగ్గంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కళాశాల విద్యా శాఖ కమిషనర్ ఆదేశాల ప్రకారం ప్రిన్సిపాల్ డా.డి. చెన్నారావు ఆధ్వర్యంలో అకడమిక్ ఆడిట్ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి కళాశాల విద్యాశాఖ నియమించిన డా. జి.పి. చక్రవర్తి, పి.ఆర్. ప్రభుత్వ కళాశాల కాకినాడ బయో-టెక్నాలజి ఆధ్యాపకులు మరియు డా. వి. నారాయణ రావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పెరుమాళ్ళపురం, కెమిస్ట్రీ ఆధ్యాపకులు అకడమిక్ అడ్వైసెర్స్ గా హాజరై అధ్యాపకులందరికి మార్గనిర్దేశికత్వం చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కళాశాల ప్రత్యేకతలు బోధనకు సంబందించిన వివరాలను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అకడమిక్ అడ్వైసెర్స్ కు తెలియజేశారు. ఈ కార్యక్రమమంలో డా. జి. పి. చక్రవర్తి కళాశాల చీూాజ అక్రిడేషన్ కొరకు సంసిద్ధం కావడానికి సలహాలను అంధించగా డా. వి.చీూాజ నారాయణ రావు అక్రిడేషన్ లో పాటించవలసిన మెళకువలను తెలియ చేశారు. కళాశాల లోని అన్ని డిపార్ట్ మెంట్లలో రికార్డులను పరిశీలించిన అకడమిక్ అడ్వైసెర్స్ సంతృప్తిని వెలిబుచ్చి, కళాశాలకు ఎ గ్రేడ్ ను అందించారు. తదుపరి కళాశాల మరింత మెరుగ్గా పనిచేయడానికి ఆధ్యాపకులకు తగు సూచనలు సలహాలు అందించారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ శ్రీ.సి. హెచ్. బాలరాజు , ఐ. క్యూ.ఏ. సి కో-ఆర్డినేటర్ డా. పి .వి.వి. సత్యా నారాయణ , మరియు అకడెమిక్ కో-ఆర్డినేటర్ డా.జి. సురేష్ , కెమిస్ట్రీ ఆద్యాపకులు వి. మల్లికార్జున శర్మ గారు, తెలుగు ఆధ్యాపకులు, వుమెన్ ఎంపోర్మెంట్ సెల్ కన్వీనర్ డా. డి.సత్యలత , గణిత ఆద్యాపకులు సి. హెచ్. ఝాన్సీరాణి గారు, ఫిజిక్స్ ఆధ్యాపకులు డా. వి. గోపాలకృష్ణ , జువాలజీ ఆధ్యాపకులు పి.శ్రీనివాస రావు , కామర్స్ ఆద్యాపకులు పి.పద్మ శేఖర్ , బోటని ఆధ్యాపకులు పి.నవీన గారు, కంప్యూటర్ ఆధ్యాపకులు వి.దేవి ప్రసన్న , హిస్టరీ ఆధ్యాపకులు ఆర్. శ్రీను, ఇతర

# ఘనంగా హాఫీజ్ పేట్ డివిజన్ యువనాయకుడు నిమ్మల ధాత్రీనాథ్ గౌడ్ జన్మదిన వేడుకలు






నీలగిరి వార్త

ఎన్ ఎం జి చారిటబుల్ ట్రస్ట్ సభ్యుడు హాఫీజ్ పేట్ డివిజన్ యువనాయకుడు నిమ్మల ధాత్రీనాథ్ గౌడ్ జన్మదిన వేడుకలు బుధవారం రోజు మియాపూర్ లోని అయన కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఆయన అభిమానులు, శ్రేయోభిలాషులు హాజరై కేక్ కట్ చేసి, శాలువాల తో సత్కరించి జన్మ దిన శుభాకాంక్షలు తెలిపారు. ఏ స్వార్థం లేకుండా ప్రజల కష్టాలు తీర్చే నాయకుడు ధాత్రినాథ్ గౌడ్ ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఆర్ఎంపీ పి ఎంపి వైద్యుల సంఘం తెలంగాణ రాష్ట్ర జనరల్ సెక్రటరీ రమేష్ గౌడ్ , జనప్రియ శ్రీనివాస్, గౌతమ్, హరి కృష్ణ, రామకృష్ణ, సుధాకర్, సుధీర్, విజయ్, విష్ణు, శ్రీచరణ్, తరుణ్, విల్సన్ , సీనియర్ జర్నలిస్టులు శ్రీనివాస్ గౌడ్, బండి రామకృష్ణ గౌడ్, జెల్ల విజయ్ కుమార్ ,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పైలట్ శిక్షణకు వచ్చిన యువతిపై అత్యాచారం

హైదరాబాద్,ఏప్రిల్8(నీలగిరి వార్త

బేగంపేట పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణం చోటుచేసుకుంది. ఏవికన్స్ పైలెట్ శిక్షణ సంస్థలో శిక్షణ తీసుకుంటున్న యువతిపై ట్రైనీ ఇన్ స్పెక్టర్ అత్యాచారానికి పాల్పడ్డాడు. అదే సంస్థలో శిక్షణ ఇన్స్ట్రక్టర్ గా పని చేస్తున్న కేరళకు చెందిన నసిముద్దీన్ యువతిపై అత్యాచారానికి పాల్పడ్డాడు . ఈ కేసులో నసీముద్దీన్ కు సహకరించిన దమ్మాయిగూడ కు చెందిన మరొక శిక్షణ ఇచ్చే ఇన్స్ట్రక్టర్ సల్మాన్. యువతి పై అత్యాచారం జరిపి వీడియోలు ఫోటోలు తీసుకుని పలుమార్లు బెదిరింపులకు పాల్పడ్డాడు నసీముద్దీన్. ట్రైనింగ్ కోసం వచ్చిన యువతిని మాయ మాటలతో లొంగ దీసుకున్న ట్రైనర్ నసిముద్దీన్. పలు మార్లు వేధింపులకు పాల్పడడంతో యువతి ట్రైనింగ్ ఆపేసింది. 2025 అత్యాచారం జరిగిన ప్రాంతం బేగంపేట పరిధిలో ఉండడం తో బేగంపేట పోలిస్ లకు ఫిర్యాదు చేసింది. జనవరి 2025 నుండి పలుమార్లు అత్యాచారానికి పాల్పడ్డట్లు ఫిర్యాదులో బాధితురాలు పేర్కొన్నది. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన బేగంపేట పోలీసులు నసీముద్దీన్ ను అరెస్టు చేసినట్లు తెలిపారు.

Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# గర్భిణులు ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే వైద్యం పొందాలి









## సిద్దిపేట జిల్లా కలెక్టర్ కట్టా హైమావతి

## సేఫ్ మదర్ డేలో కలెక్టర్ హైమావతి

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 08, నీలగిరి వార్త

జిల్లాలోని అన్ని ప్రభుత్వ మాతా-శిశు ఆరోగ్య కేంద్రాల్లో గర్భిణి మహిళలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని, ప్రతి గర్భిణి తప్పనిసరిగా ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే వైద్యం పొందాలని సిద్దిపేట జిల్లా కలెక్టర్ కట్టా హైమావతి సూచించారు. బుధవారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్లో భాగంగా జిల్లా కేంద్రంలోని జిల్లా జనరల్ ఆసుపత్రిలో నిర్వహించిన "సేఫ్ మదర్ డే" కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ హైమావతి మాట్లాడుతూ ఏప్రిల్ 6 నుంచి 11 వరకు హెల్త్ వీక్గా నిర్వహిస్తూ ప్రతిరోజూ ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. గర్భధారణ ప్రారంభం నుంచి శిశువు జననం వరకు తల్లి-శిశువుల ఆరోగ్య సంరక్షణే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. గర్భిణులు వైద్యుల సూచనలు తప్పనిసరిగా పాటించాలని, పౌష్టికాహారం తీసుకోవడంతో పాటు మానసిక ప్రశాంతతను కాపాడుకోవాలని సూచించారు. గర్భధారణ నిర్ధారణ అయిన వెంటనే సమీప ఆరోగ్య కేంద్రానికి సమాచారం ఇవ్వాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్ని వైద్య సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని, ముఖ్యంగా 7వ, 8వ, 9వ నెలల్లో తప్పనిసరిగా వైద్య పరీక్షలు చేయించుకోవాలని, ప్రసవం కూడా ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే జరగాలని సూచించారు. గర్భిణుల ఆరోగ్య సంరక్షణలో భర్తలు, కుటుంబ సభ్యుల సహకారం ఎంతో అవసరమని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ ధనరాజ్, సైకియాట్రి విభాగం హెచ్వోడి డాక్టర్ శాంతి, ఎన్సీడీ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ బాబ్జి, డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ మహేందర్ రెడ్డి, నర్సింగ్ కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా జనరల్ ఆసుపత్రిలోని సైకియాట్రి విభాగం, డి-అడిక్షన్ సెంటర్ను కలెక్టర్ సందర్శించారు. కుటుంబ సమస్యలతో డిప్రెషన్కు గురైన రోగితో మాట్లాడి జీవితం ఎంతో విలువైనదని, కష్టసుఖాలను ఎదుర్కొంటూ మానసికంగా దృఢంగా నిలవాలని సూచించారు. చదువుతో పాటు మంచి అలవాట్లు అలవర్చుకుని, మానసిక వైద్య నిపుణుల సూచనలు పాటిస్తూ ఉన్నత స్థానానికి ఎదగాలని ఆమె

# జనగణన కార్యక్రమాన్ని ప్రణాళికబద్ధంగా, పకడ్బందీగా నిర్వహించాలి






## భవిష్యత్తు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ప్రణాళికకు గణాంకాలు కీలకం..

## జనగణన 2027 హౌస్ లిస్టింగ్ పై అధికారులకు శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ సత్య ప్రసాద్..

జగిత్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 08, నీలగిరి వార్త

జనగణన కార్యక్రమాన్ని ప్రణాళిక బద్ధంగా, పకడ్బందీగా నిర్వహించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తెలిపారు. బుధవారం జనగణన 2027 కార్యక్రమం నిర్వహణలో భాగంగా తొలిదశలో నిర్వహించనున్న హౌస్ లిస్టింగ్ , హౌసింగ్ సెన్సెస్ సంబంధించి సంబంధిత అధికారులకు సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ మాట్లాడుతూ జనగణన తొలి దశ లో నిర్వహించాల్సిన హౌస్ లిస్టింగ్ కార్యక్రమంపై నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో చెప్పిన అంశాలు ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గతంలో పలు మార్లు సామాజిక, ఆర్థిక సర్వే నిర్వహించామని, ఇందులో సమాచారం అందించడం ఐచ్చికమని, జనగణన కార్యక్రమంలో ప్రతి ఒక్కరు తప్పనిసరిగా సమాచారం ఇవ్వాల్సి ఉంటుందని తెలిపారు. జనగణన కార్యక్రమంలో సమాచారం ఇవ్వడానికి నిరాకరించినా, తప్పుడు సమాచారం అందించిన చట్టం ప్రకారం కేసు నమోదు చేసే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఎన్యుమరేటర్లకు జనగణన సంబంధించి అన్ని అంశాలలో పూర్తి అవగాహన ఉండాలని అన్నారు. జనగణన సంబంధించి అధికారులకు ఇచ్చిన మేటిరియల్ ఒకటి రెండు సార్లు చదవాలని అన్నారు. జనగణన సంబంధించి సాఫ్ట్ వేర్ పని తీరు గమనించాలని, ప్రతి ఒక్క అంశాన్ని అధికారులు క్షుణ్ణంగా పరిశీలించాలని కింది స్థాయి సిబ్బందికి వదిలి పెట్టవద్దని అన్నారు. జనగణన కార్యక్రమం దేశ అభివృద్ధి ప్రణాళికల రూపకల్పనలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ప్రజల నివాస గృహాల వివరాలు, మౌలిక సదుపాయాల స్థితి, కుటుంబాల వివరాలు తదితర అంశాలను ఈ దశలో నమోదు చేయడం జరుగుతుందని వివరించారు. శిక్షణలో భాగంగా డేటా సేకరణ విధానం, డిజిటల్ పరికరాల వినియోగం, ఫీల్డ్ స్థాయిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. మే 11 నుంచి జనగణన కార్యక్రమం ప్రారంభమై అవకాశం ఉందని పేర్కొన్నారు. జిల్లాలో జనగణన కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా భవిష్యత్తులో ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల ప్రణాళికకు అవసరమైన ఖచ్చితమైన గణాంకాలు సిద్ధమవుతాయని పేర్కొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి. ఎస్ లత, ఏఓ హకీమ్, మండలాల

# వరద ముంపునకు గురైన గిరిజన గురుకుల పాఠశాల నాగిరెడ్డిపేట్ కు గ్రీన్కో ఫౌండేషన్ ఆపన్నహస్తం

## - కామారెడ్డి కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఐఏఎస్ సమక్షంలో కంప్యూటర్ల అందజేత.

కామారెడ్డి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 08, నీలగిరి వార్త

:

కామారెడ్డి జిల్లా, సరంపల్లిలోని గిరిజన గురుకుల పాఠశాల, కళాశాల, గతేడాది వచ్చిన భారీ వరదల కారణంగా తీవ్రమైన నష్టాన్ని చవిచూసింది. ముఖ్యంగా కంప్యూటర్ ల్యాబ్ పూర్తిగా నీట మునిగిపోయి విద్యార్థుల చదువుకు ఆటంకంగా మారింది. ఈ సమస్యను ప్రిన్సిపల్ బి. అమర్ సింగ్ జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఐఏఎస్ గారి దృష్టికి తీసుకువెళ్లగా, వారు సానుకూలంగా స్పందించి తక్షణ సాయం అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థు లు గ్రీన్కో ఫౌండేషన్ ప్రతినిధులకు, అలాగే ఇంతటి గొప్ప అవకాశం కల్పించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



# పాడి రైతులు జీవామృతం తయారు తెలుసుకోవాలి

## ఏఈఓ నాగార్జున

దుబ్బాక ప్రతినిధి (తొగుట), ఏప్రిల్ 08,నీలగిరి వార్త

:దుబ్బాక నియోజకవర్గం తొగుట మండలంలోని బండారుపల్లి గ్రామం పాడి రైతులకు జీవామృతం తయారి పైన వ్యవసాయ విస్తరణ అధికారి నాగార్జున బుధవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ పశువులు ఉన్న ప్రతి రైతు జీవామృతం తయారీ తెలుసుకోవాలని సూచించారు. రైతులు వ్యవసాయంలో కేవలం రసాయన ఎరువుల పైన ఆధారపడకుండా పశువులు ఉన్న రైతులు ఘన జీవామృతం, ద్రవ జీవామృతం వినియోగించి రసాయనిక ఎరువులు వినియోగం తగ్గించాలని తెలిపారు. రైతులు ఘన జీవామృతాన్ని అనుకూలమైన ఎండాకాలంలో తయారు చేసుకోవాలని, భూసారం పెంపుదలలో పశువుల ఎరువు, వర్మీ కంపోస్టులకు ఇది చక్కని ప్రత్యామ్నాయమని, ఎకరానికి ఏటా 400 కిలోలు వేస్తే చాలని పేర్కొన్నారు. ఘన జీవామృతాన్ని దుక్కిలో వేసుకోవడంతోపాటు, నిల్వ చేసుకొని కొద్ది నెలల తర్వాత కూడా అవసరాన్ని బట్టి పంటలకు వేసుకోవచ్చని, వానాకాలం కోసం ప్రస్తుతం ఘన జీవామృతాన్ని తయారు చేసుకోవడం మంచిదని తెలిపారు. ఘనజీవామృతం తయారీ విధానం తయారీకి కావాల్సిన పదార్థాలు ఇలా ఉన్నాని, పశువుల పేడ (వారం రోజుల్లో సేకరించినది) 100 కిలోలు, పశువుల మూత్రం 5 లీటర్లు, ద్విదళ పప్పుల పిండి 2 కేజీలు, బెల్లం 2 కేజీలు, పిడికెడు పుట్టమట్టి లేదా రసాయనాలు తగలని పొలం గట్టు మన్నుతో తయారు చేసుకోవాలని తెలిపారు. తయారును ఈ విధానంలో చేయాలని, చెట్టు నీడలో లేదా షెడ్డులో ఈ పదార్థాలన్నిటినీ వేసి చేతితో బాగా కలిపి, 10 రోజులు ఆరబెడితే ఘనజీవామృతం సిద్ధమవుతుందని, తయారు చేసిన వారం రోజుల్లో పొలంలో వెదజల్లి, దుక్కి దున్నవచ్చని, నిల్వ చేసుకొని తదనంతరం వాడుకోవాలనుకుంటే, దినుసులన్నీ కలిపిన వెంటనే గుండ్రటి ఉండలుగా చేసి నీడలో ఆరబెట్టుకోవాలని, ఆ ఉండలను గోనె సంచులలో నిల్వ ఉంచుకోవాలని, సీజన్లో అవసరమైనప్పుడు ఉండలను పొడిగా చేసుకొని పొలంలో వెదజల్లుకోవాలని పేర్కొన్నారు. ఘన జీవామృతాన్ని ఎకరానికి దుక్కిలో కనీసం 400 కిలోల ఘన జీవామృతం వేసుకోవాలని, దానితోపాటు పైపాటుగా ఎకరానికి కనీసం మరో 200 కిలోలు వేసుకోగలిగితే మంచిదని, పంటలకు పోషకాల లోపం లేకుండా మంచి దిగుబడులు పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కోల వెంకట్ స్వామితో పాటు పలువురు గ్రామ రైతులు పాల్గొన్నారు.




# కాంగ్రెస్ జిల్లా కార్యదర్శిగా బొల్లె భాస్కర్ బాధ్యతలు స్వీకరణ

ములుగు/కన్నాయిగూడెం, ఏప్రిల్ 08,

నీలగిరి వార్త

:

ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శిగా బొల్లె భాస్కర్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ, ప్రజల సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తానని భాస్కర్ పేర్కొన్నారు.



# న్యాయవాదిని చంపుతానని బెదిరింపు.

## నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

**చర్యల కోసం న్యాయవాదుల నిరసన...**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ బార్ అసోసియేషన్ సభ్యుడు, మాజీ అధ్యక్షుడు పిట్టల భూమేష్‌ను చంపుతానని బెదిరించిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ న్యాయవాదులు ఆందోళన చేపట్టారు. ఈ మేరకు బుధవారం వేములవాడ కోర్టు విధులను బహిష్కరించి, కోర్టు ప్రధాన ద్వారం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ, ధర్మపురి పట్టణానికి చెందిన రౌడీషీటర్ గంగాధర్, పిట్టల భూమేష్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడమే కాకుండా ప్రాణహాని బెదిరింపులకు పాల్పడడం తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ఇలాంటి ఘటనలు న్యాయవృత్తి గౌరవానికి భంగం కలిగిస్తాయని, వెంటనే ప్రభుత్వం స్పందించి సంబంధిత వ్యక్తిపై కఠినమైన చట్టాల ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు గొంటి శంకర్, ప్రధాన కార్యదర్శి పుప్పాల భాను కృష్ణ, సంయుక్త కార్యదర్శి కనికరపు శ్రీనివాస్, కోశాధికారి జెట్టి శేఖర్, గ్రంథాలయ కార్యదర్శి మొగిలి సుజాత, క్రీడల కార్యదర్శి వంగల కర్ణ, మహిళ ప్రతినిధి తమిరి అన్నపూర్ణ, సీనియర్ ఈసి సభ్యులు మారుముఖం అనిల్ కుమార్, జూనియర్ ఈసి మెంబర్ ఉల్లెందుల అనిల్, సీనియర్ న్యాయవాదులు నాగుల సత్యనారాయణ, తిరుమల గౌడ్, పొత్తూరు అనిల్ కుమార్, గుడిసె సదానందం, రేగుల దేవేందర్, విద్యాసాగర్ రావు, పెంట రాజు, గడ్డం సత్యనారాయణ రెడ్డి, కొడిమ్యాల పురుషోత్తం, నక్క దివాకర్, మాదాసు దేవయ్య, కందుల క్రాంతి కుమార్,నరాల శ్రీనివాస్, కాతుబంద నర్సింగరావు నడిగోట్ల హరికృష్ణ పిల్లి మధు, రేగుల రాజకుమార్, మహిళ న్యాయవాదులు పడిగెల మమత, నాయిమా నాసారి తదితరులు పాల్గొన్నారు..



# యశోద హాస్పిటల్ లో మరో అద్భుత శస్త్రచికిత్స..

## హైటెక్ సిటీలో కన్సల్టెంట్ దోరాసిక్ సర్జన్ డాక్టర్ మంజునాథ్ బాలే

**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి.**

హైదరాబాద్ లో అత్యాధునిక దోరాసిక్ కేర్ లో ప్రముఖ కేంద్రమైన యశోద హాస్పిటల్స్ హైటెక్ సిటీ, భారతదేశంలో ప్రధాన ప్రజారోగ్య సవాలుగా ఉన్న మల్టీడ్రగ్- రెసిస్టెంట్ ట్యూబర్క్యులోసిస్ (ఎం డి ఆర్ టి బి) నిర్వహణలో బహుళ విభాగ విదానం యొక్క ప్రాముఖ్యతను హైలైట్ చేసింది. ఎం డి ఆర్ -టి బి అనేది కీలకమైన ఫార్మ్-లైన్ మెడిసెన్స్ కు నిరోధకతను కలిగి ఉన్న ట్యూబర్ క్యులోసిస్ జాతుల వల్ల సంభవిస్తుంది, ఇది చికిత్సను మరింత కెమికల్ గా ,దీర్ఘకాలం మరియు తగిన విధంగా నిర్వహించకపోతే తరచుగా తక్కువ ప్రభావవంతంగా చేస్తుంది. మెడికల్ థెరపీలో గణనీయమైన పురోగతి ఉన్నప్పటికీ, కొంతమంది రోగులు నిరంతర లేదా సంక్లిమెంట్ వ్యాధిని కలిగి ఉంటారు. దీని గురించి మాట్లాడుతూ, యశోద హాస్పిటల్స్ హైటెక్ సిటీలో కన్సల్టెంట్ దోరాసిక్ సర్జన్ అయిన మంజునాథ్ బాలే, "డ్రగ్ థెరపీ వీణ=-ుదీ చికిత్సకు పునాదిగా ఉన్నప్పటికీ, శస్త్రచికిత్స జాగ్రత్తగా ఎంచుకున్న రోగులలో విలువైన అనుబంధంగా ఉద్భవించింది. సరైన సమయం మరియు రోగి ఎంపికత, ఆస్త్రచికిత్స జోక్యం ఫలితాలు మరియు ఉచిన జర్మాతను లంచంగా మెరుగుపరుస్తుంది." శస్త్రచికిత్స ఎప్పుడు పరిగణించబడుతుంది? ఎంపిక చేసిన సందర్భాల్లో సిఫార్సు




చేయబడింది. ఊపిరితిత్తుల బాగానికి స్థానికీకరించబడిన వ్యాధి,తగిన వైద్య చికిత్స ఉన్నప్పటికీ నిరంతర ఇన్ఫెక్షన్ -విస్తృతమైన కావిటరీ వ్యాధి లేదా నాశనమైన ఊపిరితిత్తులు- పునరావృతమయ్యే లేదా ప్రాణాంతక హీమోప్టిసిస్-నిరోధకత లేదా అసహనం కారణంగా పరిమితమైన ప్రభావవంతమైన ఔషధ ఎంపీకలు,శస్త్రచికిత్స ఎంపికలులోబెక్టోమీ, సెగ్మెంటిమీ. లేదా పల్మోనెక్టోమీ వంటి విధానాలు వ్యాధి యొక్క పరిధిని బట్టి నిర్వహించబడతాయి యశోద హాస్పిటల్ హైటెక్ సిటీ రోగులను ఇంటికి తీసుకో వెళుతుంది నిరంతరం కాఫ్ మరియు టీబీ లింకుల కోసం ప్రారంభ వైద్య సంరక్షణను కోరండి.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా వైద్య శాఖ ఆధ్వర్యంలో ఆరోగ్య వారోత్సవాలు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా వైద్య శాఖ ఆధ్వర్యంలో ఏప్రిల్ 6 నుండి 11 వరకు నిర్వహిస్తున్న ఆరోగ్య వారోత్సవాల సందర్భంగా,

ఐ డి ఓ సి సమావేశ మందిరంలో సురక్షిత మాతృత్వం కార్యక్రమం జిల్లా కలెక్టర్ ముఖ్య అతిధిగా హాజరై జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణీ స్త్రీల ఆరోగ్య సంరక్షణకు సురక్షిత మాతృత్వం కార్యక్రమాలు ఎంతో కీలకమని పేర్కొన్నారు. తల్లి, శిశు ఆరోగ్యం రాష్ట్ర అభివృద్ధికి ప్రాధాన్యమైన అంశమని ఆయన అన్నారు.ప్రభుత్వం అందిస్తున్న ఉచిత వైద్య సేవలు, ప్రసూతి సేవలను గర్భిణీలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే, ఆరోగ్య సిబ్బంది గ్రామ స్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించేందుకు మరింత చురుకుగా పనిచేయాలని ఆదేశించారు.అంగన్‌వాడీ మరియు ఆశా కార్యకర్తలు గ్రామ స్థాయిలో గర్భిణీలను గుర్తించి వారికి అవసరమైన పరీక్షలు, పోషకాహారం, టీకాలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా సురక్షిత మాతృత్వం పై అవగాహన కల్పించేందుకు నిర్వహించిన ప్రత్యేక వర్క్‌షాప్ లో గర్భిణీ స్త్రీల ఆరోగ్యం, ప్రసవానికి ముందు తర్వాత తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పోషకాహారం ప్రాముఖ్యత, అలాగే తల్లి, శిశువు సురక్షితంగా ఉండే విధానాలపై అవగాహన పెంపొందించడం .కార్యక్రమంలో నిపుణులైన వైద్యులు, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొని, గర్భధారణ సమయంలో తల్లులు ఎదుర్కొనే సమస్యలు, వాటి నివారణ మార్గాలు, సమయానికి వైద్య పరీక్షలు చేయించుకోవడం ఎంత ముఖ్యమో వివరించారు. అలాగే సురక్షిత ప్రసవం




కోసం ఆసుపత్రుల్లోనే ప్రసవం జరగాలని సూచించారు.ఈ వర్క్‌షాప్ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరిస్తూ సమాజంలో సురక్షిత మాతృత్వంపై అవగాహన పెంపొందుతుందని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ రవీందర్, వైద్య శాఖ అధికారులు, ఆరోగ్య సిబ్బంది, ఇతర సంబంధిత విభాగాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ముదిరాజ్ వీధి అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు అన్నప్రాసన గర్భిణీ స్త్రీలకు శ్రీమంతలు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

ముఖ్య అతిథిగా 20 వ వార్డు కౌన్సిలర్ కుమ్మరి శంకర్ రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో మున్సిపల్ 20వ వార్డు పరిధిలోని ముదిరాజ్ వీధి అంగన్వాడి కేంద్రంలో ఐసిడిఎస్ సిడిపిఓ సౌందర్య మరియు సూపర్వైజర్ ఆదేశాల మేరకు చిన్నారులకు అన్నప్రాసన గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం చేయడం జరిగింది ఇందులో 20వ వార్డు కౌన్సిలర్ కుమ్మరి శంకర్ పాల్గొన్నారు వారికి సన్మానం చేయడం జరిగింది అంగన్వాడీ టీచర్ నాగజ్యోతి ఆర్పీ బాబాయమ్మా ఆశ విజయ లక్ష్మి ఆయా గర్భిణీ స్త్రీలు బాలింతలు పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు



# మహనీయుల జయంతి వేడుకలకు ఘనమైన ఏర్పాట్లు..

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**




మంచిర్యాల జిల్లా మందమర్రి ఏరియా జిఎం రాధాకృష్ణ బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. మహనీయులు మహాత్మా జ్యోతిబా పూలే, బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిఎం రాధాకృష్ణ మాట్లాడుతూ సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి, మహిళా విద్యకు పూలే చేసిన కృషి చిరస్మరణీయం అన్నారు. మంగళవారం 14న అంబేద్కర్ జయంతి సందర్భంగా మందమర్రి సింగరేణి అంబేద్కర్ గ్రీన్ పార్కు కేంద్రంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరుగుతుందని అన్నారు. అనంతరం స్థానిక సీ.ఇ.ఆర్ క్లబ్ వేదికగా సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ఏరియాలో జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని జిఎం కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు జి.ఎల్. ప్రసాద్, అశోక్, బాలాజీ భగవతి ఝా, కె.కిరణ్ కుమార్, శ్రీధర్, దేశాయ్, సత్యనారాయణ, యూనియన్ నాయకులు, ప్రతినిధులు దాగం మల్లేష్, సివి రమణ, బి.సుదర్శన్, టీ.తారాచంద్, హరి రామకృష్ణ, కే.తిరుపతి, రవికుమార్, శివ, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్కతల గ్రామాన్ని ఎమ్మెల్యే కృషితో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తాం








గ్రామ సర్పంచ్ గంజాయి రేణుక రాములు





**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

**నవాబుపేట్ మండలం**

నవాబుపేట్ మండల పరిధిలోని ఆర్కతల గ్రామాన్ని అంచలంచెలుగా అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తానని గ్రామ సర్పంచ్ గంజాయి రేణుక రాములు పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ గ్రామంలో ఉన్న ప్రతి సమస్యను ఎమ్మెల్యే కాలే యాదయ్య తో చర్చించి సమస్యలు తీర్చి అభివృద్ధికి తోడ్పడుతామని తెలిపారు గ్రామంలోని ప్రతి వార్డులో ఉన్న ప్రతి సమస్యను తీర్చిదిద్దడమే లక్ష్యంగా గ్రామంలో వీధి దీపాలు కానీ సిసి రోడ్లు కానీ అదేవిధంగా స్కూల్ కాంపౌండ్ వాల్ విషయంలో కానీ గ్రామంలో త్వరగా డ్వాక్రా మహిళ భవనాన్ని నిర్మించడంతోపాటు గ్రామపంచాయతీ భవనాన్ని కూడా వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో ఉంచే విధంగా పనిచేస్తామని అదేవిధంగా గ్రామంలో హెల్త్ క్యాంపు. నిర్వహించడం జరుగుతుందన్నారు. గ్రామంలో పారిశు ద్ధత గురించి ఎక్కువ శ్రద్ధ పెట్టడం జరుగుతుందని సర్పంచ్ అన్నారు గ్రామ సమస్యలను పెద్దలు సీనియర్ నాయకులతో చర్చించి తీర్చే విధంగా ముందుకు అడుగు వేస్తామని అన్నారు ఇప్పటికే ఎమ్మెల్యే కృషితో గ్రామానికి నిధులు తీసుకువచ్చి సిసి రోడ్లు వేయడం. గ్రామంలో నర్సరీని అభివృద్ధి చేసే విధంగా ప్రతిరోజు నీళ్ళు పట్టి మొక్కలు పెంచుతున్నామని ఇప్పటికే 70% మొక్కలు పచ్చగా ఉన్నాయని తెలిపారు గ్రామంలో మండలంలోనే ఆర్కతల గ్రామంలో మొట్టమొదటిగా స్కూల్ కాంపౌండ్ వాల్ ను పూర్తి చేయడం జరిగిందని గ్రామంలోని ఎలాంటి సమస్యలు తావు లేకుండా గ్రామాన్ని అభివృద్ధి చేసే విధంగా చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య సహాయంతో మరింత అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు.

## రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ని కలిసిన కూన శ్రీశైలం గౌడ్

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్ :**

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ని కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ మర్యాద పూర్వకంగా కలిశారు. కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ గాంధీభవన్లో తెలంగాణ రాష్ట్ర పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిసి ఇటీవల ప్రకటించిన మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కమిటీ మరియు త్వరలో ప్రకటించబోయే డివిజన్ కమిటీలపై వారు చర్చించారు, నియోజకవర్గంలో పార్టీ బలోపేతంపై తీసుకోవలసిన అంశాలపై మహేష్ కుమార్ గౌడ్ పలు సలహాలు సూచనలు చేశారు.అదేవిధంగా రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలో అత్యధిక స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలిచే విధంగా కృషి చేయాలని కోరినట్లు మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ గారు తెలిపారు.



## ప్రజల శాంతి, సామరస్యానికి ప్రతీక పవిత్ర సండల్ : బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్ :**

ఈరోజు జీహెచ్ఎంసీ నిజాంపేట్ సర్కిల్ పరిధి బాచుపల్లి లోని జీతే పీర్ దర్గా వద్ద నిర్వహించిన సండల్ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పి, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ హాజరై చాధర్ ను సమర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... జీతే పీర్ దర్గా వంటి పుణ్యక్షేత్రాలు మన సమాజంలో మత సామరస్యానికి ప్రతీకలని తెలిపారు. అన్ని మతాల ప్రజలు కలిసికట్టుగా ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొనడం మన సంప్రదాయాన్ని మరింత బలపరుస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ ధన్ రాజ్ యాదవ్, పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, ఎండీ. సలీం భాయ్, ఆగం రాజు, నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, చందు ముదిరాజ్, సాంబశివ రెడ్డి, డాక్టర్ హుస్సేన్, లడ్డు పటేల్, అభిషేక్, సలీం, చంద్రయ్య, సలీం, మక్సూద్ అలీ, ఇర్ఫాన్, ముంతాజ్, అల్లావుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.






## ప్రజాసమస్యల పై నిత్యం పోరాడేది సిపిఐ పార్టీ.

### సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్.

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్ :**

ఇంటింటికి సిపిఐ కార్యక్రమం సందర్భంగా నాలుగవ రోజు జగతగిరిగుట్ట డివిజన్ మైసమ్మ నగర్ లో ఇంటింటికి తిరిగి సిపిఐ చేసిన పోరాటాలను తెలుపుతూ ప్రజలకు కరపత్రాలను పంచడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మైసమ్మ నగర్,అంజయ్య నగర్లో మంచి నీటి కోసం సిపిఐ ఆధ్వర్యంలో నే బోర్ వెయ్యించి నీటిని సరఫరా చేసి నీటి ఇబ్బందిని తీర్చింది సిపిఐ పార్టీ అని అన్నారు. అన్ని విధుల్లో విధి దీపాలను,రోడ్లను వెయ్యించామని అన్నారు. పాత ప్రజలందరికి నేటికీ సిపిఐ పార్టీ అంటే అభిమానమని,ఏ పార్టీలో ఉన్నపటికీ గూడు ను కల్పించిన చరిత్ర సిపిఐ పార్టీదని స్థానిక ప్రజలు తమ అభిప్రాయాలను తెలుపుతూ,సిపిఐ పార్టీ ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తుందని అలాంటి పార్టీ అధికారంలోకి వస్తే చూడాలని ఉందని తెలపడం సిపిఐ నాయకులకు స్ఫూర్తి కల్గిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో వచ్చిన అభిప్రాయాలను,సమస్యలను నెరవేర్చడానికి సిపిఐ కార్యకర్తలు కృషి చేస్తారని అన్నారు.
ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్,రాష్ట్ర సమితి సభ్యులు ఏసురత్నం, సహాయ కార్యదర్శి హరినాథ్ ప్రజానాట్యమండలి అధ్యక్షులు ప్రవీణ్,బాబు,సిపిఐ నాయకులు నర్సింహారెడ్డి,మల్లేశ్వ,మహేందర్,వెంకటేష్,సహదేవ రెడ్డి, కీర్తి, కొండయ్య,నర్సయ్య,వీరాస్వామి, రాజు,సామెల్,యాదగిరి,కృష్ణ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.




## ఇందిరా మహిళ శక్తి క్యాంటీన్ ను ప్రారంభించిన కొలన్ హన్మంత్ రెడ్డి

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్ :**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సుచిత్రలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళ శక్తి క్యాంటీన్ ను కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా హన్మంతన్న మాట్లాడుతూ, మహిళల ఆర్థిక స్వావలంబనకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని, ప్రజలకు తక్కువ ధరలకు నాణ్యమైన భోజనం అందించాలనే ఉద్దేశంతో ఈ క్యాంటీన్ను ప్రారంభించామని తెలిపారు. ఈ క్యాంటీన్ను మంతన్న గారి చేతుల మీదుగా ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందని పేర్కొంటూ, మహిళా సాధికారత దిశగా ఇది ఒక ముఖ్యమైన అడుగుగా నిలుస్తుందని, మహిళా స్వయం ఉపాధికి తోడ్పాటు అందించడం, ప్రజలకు నాణ్యమైన భోజనం అందించడమే లక్ష్యంగా ఈ క్యాంటీన్ ఏర్పాటు చేయబడింది తెలిపారు .ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు దాముని శ్రవణ్ ముదిరాజ్, బేకు శ్రీనివాస్, లక్ష్మీ చౌదరి, మైసీగారి శ్రీనివాస్, సిద్ధనోళ్ల సంజీవరెడ్డి, జక్కుల మల్లేష్ యాదవ్, ముత్యం రెడ్డి, బండి శ్రీనివాస్ గౌడ్, రంగయ్య, బాలప్ప, సుజాత యాదవ్, నాగ, రేవతి, మాధురి, కూన చింటూ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని ఘనంగా విజయవంతం చేశారు.




## గడప గడపకు బీజేపీ. రావుల శేషగిరి సంకల్ప యాత్ర

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్ :**



భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో "గడప గడపకు బీజేపీ" కార్యక్రమంలో భాగంగా, బీజేపీ నాయకుడు శ్రీ రావుల శేషగిరి ఆధ్వర్యంలో "సంకల్ప యాత్ర" నిర్వహించబడుతుంది.ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడీ ప్రజారంజక పరిపాలనతో పాటు కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేసే ఉద్దేశంతో ఈ యాత్ర చేపడుతున్నారు.ఈ కార్యక్రమం 2026 ఏప్రిల్ 9 వ తేదీన గురు వారం సాయంత్రం 6:00 గంటలకు, గాజుల రామారం డివిజన్లోని కైసర్ నగర్ వాగ్దేవి స్కూల్ దగ్గర రేణుకా ఎల్లమ్మ నల్ల పోచమ్మ గుడి నుండి ప్రారంభమవుతుందని ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా స్థానిక బిజెపి నాయకులు విజ్ఞప్తి చేశారు.

## పులుమామిడి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశం చేసిన చేవెళ్ల నియోజకవర్గ ఇన్చార్జ్ పామేనా భీమ్ భరత్

ఇందిరమ్మ రాజ్యంలోనే పేదింటి కల నెరవేరింది - మండల అధ్యక్షులు మేడిపల్లి వెంకటయ్య

కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వం.గ్రామ సర్పంచ్ దాన నర్సింలు

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ మండలం

ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించిన:చేవెళ్ల నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామేన భీమ్ భరత్

నవాబ్ పెట్ మండలం పులుమామిడి గ్రామంలో మంగలి శ్రీలత భర్త మానేయ వారి నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటిని ఈరోజు ఘనంగా ప్రారంభించిన చేవెళ్ల నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామేన భీమ్ భరత్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆనాడైనా ఏనాడైనా పేదల పక్షాన ఉంటుందని పేదల సంక్షేమం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని గత ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి నియోజకవర్గానికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని మేనిఫెస్టో లో ఇచ్చిన మాట ప్రకారం ఇళ్లను మంజూరు చేస్తూ పేదల పక్షాన దేవునిలా నిలబడి పేదల కోసం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని అన్నారు..ఈ కార్యక్రమంలో నవాబ్ పెట్ మండలం అధ్యక్షులు వెంకటయ్య మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సామ వెంకట్ రెడ్డి , నవాబ్ పేట సర్పంచ్ నరసింహ రెడ్డి , ప్రభాకర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రసాద్ , యూత్ కాంగ్రెస్ నాయకులు ఉపేందర్ రెడ్డి ,యావాపూర్ సర్పంచ్ లక్ష్మణ్ , పులుమామిడి సర్పంచ్ నరసింహులు , చించల్ పెట్ సర్పంచ్ అనంత రాములు , ఉప సర్పంచ్ లు మల్లేష్ ,రాజు ,మహేందర్ రెడ్డి ,ప్రభాకర్ రెడ్డి ,పాండు రంగా రెడ్డి ,వెంకయ్య , గ్రామ కమిటీ అధ్యక్షులు ఇందిరమ్మ కమిటీ మెంబెర్స్ సీనియర్ నాయకులు , వార్డు నెంబర్లు కూరెళ్ళ రామలక్ష్మి సుధాకర్ పాపయ్య హరిప్రసాద్, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయంలో సమస్యల పరిష్కారానికి కృషిచేస్తా

### బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్ :**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని 125 – గాజుల రామారం డివిజన్ కైసర్ నగర్ బస్తీతో పాటు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయం లలో బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా కైసర్ నగర్లో నూతనంగా నిర్మించిన రోడ్డును పరిశీలించడంతో పాటు స్థానికంగా నెలకొన్న మురుగునీటి అవుట్ లేట్ సమస్యతో పాటు మంచినీటి సరఫరా లాంటి సమస్యలను స్థానికులు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయాల లబ్ధిదారులు ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ గారి దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ఈరోజు కైసర్ నగర్తో పాటు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయాలలో పర్యటించారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ మాట్లాడుతూ ప్రైవేట్ అపార్ట్మెంట్లకు దీటుగా సకల సౌకర్యాలను కల్పిస్తూ నిరుపేదల సొంతింటి కలను నెరవేర్చిన మహోన్నత నాయకులు బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గారన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయాలలోని మౌలిక వసతుల సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ వస్తున్నామని అందులో భాగంగా ఇప్పటికే సేవరేజ్ మేనేజ్మెంట్ సమస్యతో పాటు వీధి దీపాల నిర్వహణ సమస్యను పరిష్కరించామని, రానున్న రోజుల్లో కూడా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయాలలోని సమస్యల పరిష్కారానికి చేస్తానన్నారు. మురుగునీటి అవుట్ లేట్ సమస్యతో పాటు మంచినీటి సమస్య పరిష్కారం కోసం ప్రణాళికలు రూపొందించి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.గతంలో మన బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కైసర్ నగర్ బాచుపల్లి లింక్ రోడ్డును ఏర్పాటు చేయడంతో పాటు కైసర్ నగర్ బస్తిని అభివృద్ధి పరిచామని, అభివృద్ధిలో భాగంగా నేడు కైసర్ నగర్ బస్తీ రోడ్డును నిర్మించి అభివృద్ధి పరిచామని, రానున్న రోజుల్లో కైసర్ నగర్ తో పాటు కుత్బుల్లాపూర్ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ అధికారులు, 2 బిహెచ్కె డిగ్నిటీ హౌసింగ్ సొసైటీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సాదుల వేణు, ముఖ్య సలహాదారులు షేక్ సాజిద్ చౌష్, ఎండి.ఆతిక్ రెహ్మాన్, బ్రహ్మనాయుడు, ప్రధాన కార్యదర్శి మోహన్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి సయ్యద్ షఫీ, కోశాధికారి ఎస్. ఏ.ఖయుమ్, స్థానిక నాయకులు పరుశ శ్రీనివాస్ యాదవ్, విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాల్రాజ్, అడ్వకేట్ కమలాకర్, తెలంగాణ సాయి, చెట్ల వెంకటేష్, బోయిని మహేష్, చిన్నా చౌదరి, తారా సింగ్, సాయిబాబా, మామి, అజయ్ గుప్తా, నయీమ్, మసూద్, నవీన్, తురియా నాయక్, కిషోర్ యాదవ్, ఉపేందర్ రెడ్డి, సురేష్, చిన్నా బాబు, నగేష్, చిన్నా, సయ్యద్ రంజాన్, ప్రసాద్, శివా నాయక్, ఆసిఫ్, గౌస్ తదితరులు పాల్గొన్నారు.





## ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తున్న పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ)

### రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు పశ్య పద్మ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లా కొత్త బస్టాండ్ లో విరాళాల సేకరణ రెండో రోజు సందర్భంగా ప్రజా పోరాటాల కోసం నిత్యం సిపిఐ పోరాడుతుందని పేద మధ్యతరగతి ప్రజల కోసం నిత్యం ఉద్యమాలు నిర్వహిస్తున్నామని ఆమె అన్నారు. అదేవిధంగా సామాన్యులు జీవించే హక్కును కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని ఆమె అన్నారు. కార్మికుల విద్యార్థుల కర్షకుల మేధావుల గొంతులను ప్రశ్నించే గొంతులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కాలరాస్తున్నారని ఆమె అన్నారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని నిరుద్యోగులకు విద్యార్థులకు కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఆమె అన్నారు. ప్రజా సమస్య పరిష్కరించుకుంటే భారత కమ్యూనిస్టు పార్టీగా నిరంతరం ఉద్యమాలు నిర్వహిస్తామని ఆమె కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు పశ్య పద్మ. సిపిఐ కామారెడ్డి జిల్లా కార్యదర్శి ఎల్. దశరథ్, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పి. బాలరాజ్ సిపిఐ నాయకులు ప్రవీణ్ సాయిలు ఆముదాల గంగాధర్. ఏఐఎస్ఎఫ్ నాయకులు సంపత్ శివప్రసాద్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.





## పేదింటి పెళ్లికూతురికి పుస్తె మట్టల అందజేత టీపీసీసీ స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి నియోజకవర్గ కేంద్రంలోని రాజంపేట గ్రామానికి చెందిన తలమడ్ల పోచయ్య, మానమ్మ, నవ్య (ధరణి) ఇంట్లో పరిస్థితి బాలేనందున పెళ్లికూతురి తల్లి మరియు కుటుంబ సభ్యులు టీపీసీసీ స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి ని కోరగా వెంటనే స్పందించి పెళ్లికి సంబంధించిన పుస్తె మట్టలు స్వయంగా పెళ్లి కార్యక్రమంలో వచ్చి రాజంపేట మండల కేంద్రంలోని పెళ్లిలో వచ్చి పుస్తె మట్టలు అందజేశారు. కార్యక్రమంలో రాజంపేట కాంగ్రెస్ సీనియర్ నాయకులు వీరన్న పటేల్, మున్సిపల్ కౌన్సిలర్లు గడ్డమీది మహేష్, మాజీ కౌన్సిలర్లు జూలూరి సుధాకర్,సలీం,జమీల్, చేవెళ్ల రాజు,పిడుగు సాయి బాబు,భూపతి,బల్ల శ్రీనివాస్,కర్ణాకర్,పండు శ్రీకాంత్,ఆకాష్ పాల్గొన్నారు.



## బోల్లారం అంగన్వాడి కేంద్రంలో అన్న ప్రసాన ఏఎల్ఏంఎస్సీ కమిటీ మీటింగ్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మండలం బోల్లారం గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో ఐసిడిఎస్ సీడీపీఓ సౌందర్య సూపర్వైజర్ ఆదేశాల మేరకు బుధవారం రోజున బోల్లారం సర్పంచ్ సౌజన్య ఆధ్వర్యంలో అన్నప్రాసన నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ జాభిద్ ఏఎన్ఎం అంగన్వాడి టీచర్ భారతి ఏఎల్ఏంఎస్సీ కమిటీ ఛైర్మన్ వార్డు సభ్యులు సుజాత శిరీష ఆశ వర్కర్ గర్భిణీ స్త్రీలు బాలింతలు పిల్లలు తల్లులు తదితరులు పాల్గొన్నారు.





## కొత్తపల్లి గ్రామంలో బిజెపి కార్యకర్తకు ఆర్థిక సహాయం

**కోటగిరి , ఏప్రిల్ 8 , నీలగిరి వార్త ప్రతినిధి.**

కోటగిరి మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన బిజెపి కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సాయం బుధవారం బాన్స్వాడ నియోజకవర్గ నాయకులు కోనేరు శశాంక్ బుధవారం ఆర్థిక సాయం అందజేయడం జరిగింది.కోటగిరి మండలం, కొత్తపల్లి గ్రామానికి చెందిన ఇట్టే హనుమాన్లు గారి తండ్రి అయిన ఇట్టేసాయిలు గారు అనారోగ్యంతో మరణించడం జరిగింది. వారి కుటుంబ సభ్యులు ఆర్థిక పరిస్థితి బాలేదు అని తెలుసుకున్న బాన్సువాడ నియోజకవర్గ నాయకులు కోనేరు శశాంక్ తనవంతుగా ఆ కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి బూత్ అధ్యక్షులు నాగరాజు ,మండల అధ్యక్షుడు వేముల నవీన్, రుద్రూర్ మండల అధ్యక్షుడు ఆలపాటి హరికృష్ణ, పాల్గొన్నారు.



# అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏప్రిల్ 14 న మెగా రక్తదాన శిబిరం

### సామాజిక సేవతో మహనీయులను స్మరించుకుందాం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి రక్తదాతల సమూహం మరియు ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవిఎఫ్) ల ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా ఎస్సీ,ఎస్టీ ఉపాధ్యాయ సంఘం సహకారంతో,రెడ్ క్రాస్ సొసైటీ, యువజన సంఘాలు,స్వచ్ఛంద సంస్థల సహకారంతో భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏప్రిల్ 14 వ తేదీ మంగళవారం రోజున జిల్లా కేంద్రంలోని కర్షక్ బి.ఎడ్ కళాశాలలో ఉదయం 9 గంటల నుండి తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేసే మొదటి 200 మంది రక్తదాతలకు హెల్మెట్లను అందజేయడం జరుగుతుందని అన్నారు. మహనీయుల జయంతులు స్ఫూర్తిదాయకంగా సామాజిక సేవలో భాగస్వాములుగా నిలవాలని మంచి ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని కులాలకు మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరు ఈ రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేసి అంబేద్కర్ కు నివాళులు అర్పించాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో ఐ వి ఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు, ఐవిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎర్రం చంద్రశేఖర్,కామారెడ్డి



రక్తదాతల సమూహ అధ్యక్షుడు జమీల్ అహ్మద్,ఉపాధ్యక్షులు పర్ష వెంకటరమణ,ఐవిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి దొంతి సుధాకర్, కోశాధికారి కస్వ వెంకన్న,డాక్టర్ వేద ప్రకాష్,డాక్టర్ పుట్ల అనిల్ గంప ప్రసాద్ లు పాల్గొనడం జరిగింది.

# రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు డిగ్రీ కళాశాల విద్యార్థులు

### రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు డిగ్రీ కళాశాల విద్యార్థులు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

రాష్ట్రస్థాయిలో నిర్వహించే అథ్లెటిక్స్ పోటీలకు కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన నలుగురు విద్యార్థులు ఎంపికయ్యారు. బుధవారం ఇందిరాగాంధీ స్టేడియంలో నిర్వహించిన జిల్లాస్థాయి అథ్లెటిక్స్ ఎంపిక పోటీల్లో కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు.అథ్లెటిక్స్? 1500 మీటర్ల పరుగు పందెం, అండర్-20 విభాగంలో బీస్సీ బీజెడ్?సీ ద్వితీయ సంవత్సరం విద్యార్థి పి.జ్ఞానేశ్వర్, 1500 మీటర్ల పరుగు పందెం, పురుషుల విభాగం నుంచి బీకాం ద్వితీయ సంవత్సరం చదువుతున్న వంశీ, జావెలిన్ త్రో అండర్-20 విభాగంలో బీఎస్సీ బీజెడ్?సీ ద్వితీయ సంవత్సరం విద్యార్థి సాయి రోహిత్, జావెలిన్ త్రో పురుషుల విభాగంలో బీఏ ప్రథమ సంవత్సరం విద్యార్థి చంద్రశేఖర్ రెడ్డి ఉత్తమ ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు ఇన్?ఛార్జి పీడీ డాక్టర్ జి.శ్రీనివాసరావు తెలిపారు. ఎంపికైన విద్యార్థులు ఈనెల 11, 12 తేదీల్లో వరంగల్‌లో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో కళాశాల తరపున ప్రాతినిధ్యం వహించనున్నారు.

ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ్ కుమార్ విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణను, పట్టుదలను పెంచుతాయన్నారు. కళాశాల విద్యార్థులు



చదువులోనే కాకుండా క్రీడల్లోనూ రాణించి రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం గర్వకారణమని పేర్కొన్నారు. వరంగల్‌లో జరగబోయే పోటీల్లో కూడా అత్యుత్తమ ప్రదర్శన ఇచ్చి జాతీయ స్థాయికి ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.కిష్టయ్య కళాశాల వివిధ విభాగాల అధ్యాపకులు, ఆఫీస్ సిబ్బంది విజేతలకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# అర్ధరాత్రి వేళ ఆపన్నహస్తం.. 'ఆపరేషన్ కవాచ్'తో సురక్షితంగా తల్లి ఒడికి బాలుడు

### సైకిల్‌పై 50 కిలోమీటర్లు.. ఆపదలో ఉన్న బాలుడిని కాపాడిన 'ఆపరేషన్ కవాచ్' రక్షణ కవచం.

### ఆపరేషన్ కవాచ్ అద్భుతం: చీకటి ప్రయాణంలో బాలుడికి అభయమిచ్చిన పోలీసులు

### జిల్లా ఎస్పీ యం రాజేష్ చంద్ర

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

తల్లి మందలించిందని మనస్తాపం.. పంతంతో ఇల్లు వదిలి అర్ధరాత్రి ఒంటరి ప్రయాణం.. కానీ ఆ బాలుడిని క్షేమంగా తల్లిదండ్రుల వద్దకు చేర్చింది కామారెడ్డి పోలీసుల నిశిత దృష్టి. కామారెడ్డి జిల్లా పోలీస్ శాఖ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'ఆపరేషన్ కవాచ్' కేవలం నేరస్తుల వేటకే కాదు, ఆపదలో ఉన్నవారికి అభయహస్తం అని కామారెడ్డి పోలీసులు మరోసారి నిరూపించారు.నిజామాబాద్ నగరం వినాయక నగర్‌కు చెందిన 14 ఏళ్ల బాలుడు, మాతృమూర్తి మందలించడంతో తీవ్ర మనస్తాపానికి గురయ్యాడు. ఎవరికీ చెప్పకుండా మంగళవారం మధ్యాహ్నం తన సైకిల్‌పై నిజామాబాద్ నుండి కామారెడ్డి వైపు బయలుదేరాడు. దాదాపు 50 కిలోమీటర్ల ప్రయాణం చేసి, అర్ధరాత్రి 11:00 గంటల సమయంలో టేక్రియాల్ జంక్షన్ వద్దకు చేరుకున్నాడు.అదే సమయంలో అక్కడ 'ఆపరేషన్ కవాచ్' తనిఖీలు నిర్వహిస్తున్న దేవునిపల్లి పోలీసులు.. చీకట్లో ఒంటరిగా సైకిల్‌పై వెళ్తున్న బాలుడిని గమనించారు. అనుమానం వచ్చి ఆపి, బాలుడిని ప్రేమతో పలకరించగా అసలు విషయం వెలుగులోకి వచ్చింది. వెంటనే స్పందించిన పోలీసులు బాలుడి తల్లిదండ్రులకు సమాచారం అందించారు. అప్పటికే కుమారుడి ఆచూకీ తెలియక ఆందోళనలో ఉన్న తల్లిదండ్రులు బుధవారం తెల్లవారుజామున 3:00 గంటలకు దేవునిపల్లి పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నారు. పోలీసుల సమక్షంలో బాలుడికి కౌన్సెలింగ్ ఇచ్చి, క్షేమంగా తల్లిదండ్రులకు అప్పగించారు. తమ బిడ్డను కాపాడిన పోలీసులకు తల్లిదండ్రులు కన్నీటి పర్యంతమవుతూ కృతజ్ఞతలు తెలిపారు.ఈ



సందర్భంగా కామారెడ్డి జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. 'ఆపరేషన్ కవాచ్' యొక్క ముఖ్య ఉద్దేశ్యం నేరాల నియంత్రణతో పాటు, ప్రతి పౌరుడికి రక్షణ క ి లి ్ప ం చ ి డ ి ఎ ే ు న ని పునరుద్ఘాటించారు.కామారెడ్డి జిల్లాలో ప్రజల భద్రత కోసం మేము ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'ఆపరేషన్ కవాచ్' నేడు ఆపదలో ఉన్న ఒక బాలుడిని సురక్షితంగా రక్షించడం ఎంతో సంతోషకరం. అర్ధరాత్రి వేళ ఆ బాలుడు ప్రమాదకర స్థితిలో ఉన్నప్పుడు, మా సిబ్బంది అత్యంత అప్రమత్తంగా వ్యవహరించి, మానవీయ కోణంలో స్పందించి ఆ బాలుడి భవిష్యత్తును కాపాడటం అభినందనీయం.పోలీసు యంత్రాంగం ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటుంది. ముఖ్యంగా రాత్రి సమయాల్లో ఎవరైనా ఆపదలో ఉన్నా లేదా అనుమానాస్పద స్థితిలో వ్యక్తులు కనిపించినా వెంటనే 'డయల్ 100' లేదా స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలి. ప్రజల రక్షణే మా మొదటి ప్రాధాన్యత. సమయస్ఫూర్తితో వ్యవహరించి బాలుడిని కాపాడిన దేవునిపల్లి పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించడం జరిగింది.

# పిడిఎఫ్ బియ్యం రైస్ పై సిసిఎస్ టీం మెరుపు దాడి

**బోధన్, ఏప్రిల్ 8, నీలగిరి వార్త ప్రతినిధి.**





నిజామాబాద్ పోలీస్ కమీషనర్ పి.సాయి చైతన్య, ఆదేశాల మేరకు సిసిఎస్ ఏసీపీ ఇంచార్జ్ మస్తాన్ వాలి ఆధ్వర్యంలో బుధవారం రాత్రి రేషన్ బియ్యం పై దాడులు నిర్వహించారు బోధన్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల పెగడపల్లి లోని శ్రీ రాఘవేంద్ర బిన్నీ రైస్ మిల్ నందు అందజా 450 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని వాహనాన్ని ఆటోనెంబర్ ఖా16ఱ 0397 స్వాదినపరుచుకున్నారు తదుపరి చర్య నిమిత్తం బోధన్ రూరల్ పోలీస్ స్టేషన్ సిఐకి అప్పగించనైనది